


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి
చిత్తూరు | తిరుపతి
శనివారం | 31 ఆగస్టు 2024 | పేజీలు 11

## తిరుమలలో పచ్చదనాన్ని నెలకొల్పాలి

**టీటీడీ ఈఓ శ్యామల రావు**

వివరాలు 5లో

# అడవుల వల్లనే మానవాళి మనుగడ

- కుప్పంలో జిల్లా స్థాయి వన మహోత్సవం
- విద్యార్థి దశ నుండే పిల్లలు మొక్కల పెంపకంపై మక్కువ చూపాలి
- ప్రజల భాగస్వామ్యం ఉంటేనే సమాజాన్ని మార్చగలమని ముఖ్యమంత్రి నమ్మకం
- ఎకో టూరిజంను పెంపొందించడం ద్వారా అటవీ శాఖకు, ప్రజలకు ఆదాయం
- వన మహోత్సవ కార్యక్రమాన్ని మతాలకతీతంగా జరుపుకోవలసిన పండుగ
- జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ, కడ పీడీ



వివరాలు 5లో

## పరకామణి భవనాన్ని తనిఖీ చేసిన టీటీడీ ఈఓ

**తిరుమల, మేజర్‌న్యూస్:**
తిరుమలలోని పరకామణి భవనాన్ని టీటీడీ ఈఓ శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, సీవీఎస్వో శ్రీధర్‌తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఇందులో భాగంగా హుండీల తరలింపు,

మిగతా 2లో





# పరకామణి భవనాన్ని తనిఖీ చేసిన టీటీడీ ఈఓ

(మొదటిపేజీ తరువాయి)

నాణేలు, కరెన్సీల విభజన ప్రక్రియ, పరకామణి లెక్కింపు, లెక్కింపు ప్రక్రియ, డ్రెస్ కోడ్‌లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. తరువాత ఈవో సీసీటీవీ గదిని కూడా పరిశీలించారు.అంతకుముందు కట్టుదిట్టమైన భద్రత నడుమ తిరుమల ఆలయం నుంచి పరకామణి భవనానికి హుండీల తరలింపు ప్రక్రియపై సంబంధిత అధికారులతో చర్చించారు. అనంతరం తిరుపతి పరకామణి, పరకామణి సేవకులు, ఉద్యోగులతో పాటు బ్యాంకు అధికారులతో చర్చించారు. హుండీల్లో బంగారం, ఇతర విలువైన వస్తువులు, విరాళాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులు, ఇతర సంబంధిత సమాచారాన్ని ఈవోకు వివరించారు.ఈవో వెంట ఏస్ ఈ-2 సత్యనారాయణ, డిప్యూటీ ఈవో ఇంచార్జ్ పరకామణి విజయలక్ష్మి, పరకామణి, ఇంజనీరింగ్, విజిలెన్స్ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## నేడు, రేపు రాజనాల బండ తిరునాళ్లు

**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** మండలంలో వెంగలపల్లి గ్రామపంచాయతీ పరిధి రాజనాల బండలో వెలసిన శ్రీలక్ష్మి నరసింహస్వామి మరియు వీరాంజనేయ స్వామి తిరునాళ వైభవంగా జరుగుతుందని, తిరుమల తిరుపతి దేవస్థానం ఆద్వర్యంలో జరుగుచున్న మొదటి కార్యక్రమం కాబట్టి భక్తి శ్రద్దలతో శనివారం శ్రీ లక్ష్మి నరసింహాస్వామి వారి కొండపైన ఉదయం ఆరు గంటల నుండి అభిషేకములు జరపబడును. సాయంత్రం 7గంటలకు కొండపైన అఖండ జ్యోతి వెలిగించబడును. రాత్రి 9గంటలకు



రాజనాల బండవద్ద లక్ష్మినరసింహాస్వామి, వీరాంజనేయ స్వామి వారి ఉత్సవ విగ్రహములు ఊరేగింపు చేయబడును. ఆదివారం సెప్టెంబర్ 1న ఉదయం ఆరు గంటల నుండి ప్రతేక పూజలు అభిషేకాలు జరపబడును. మద్యాహ్నం 3గంటలకు స్వామి వారి తిరునాళ్ళ, ఉట్లోత్సవం జరపబడునని, భక్తులచే అన్నదాన కార్యక్రమం ఉంటుందని కార్యనిర్వాహణాధికారి తెల్పారు.కావున భక్తులు స్వామివారి తిరునాళ్ళ కు విచ్చేసి స్వామివారి కృపకు ప్కాత్రులు కావాలని ఆయన కోరారు.

## డిఎస్పీని కలసిన బీజేపీ నాయకులు

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు డిఎస్పి గా భాద్యతలు స్వీకరించిన వివి రమణ కుమార్



ను గూడూరు అర్బన్ మండల బిజెపి అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు ఆధ్వర్యం లో పార్టీ నాయకులు కలసి సత్కరించారు. అనంతరం బిజెపి యువ నాయకులు దయాకర్, ప్రధాన కార్యదర్శి గుంజి శ్రీనివాసరావు, నగర ఉపాధ్యక్షులు సురేష్ బాబు, గ్రానైట్ ప్రభాకర్ రావు, మధిర సునీల్ కుమార్, పట్టణ ఓబిసి అధ్యక్షులు కటకాల సురేష్, ఉపాధ్యక్షులు రావుల శ్రీనివాస గౌడ్, ఓబీసీ ప్రధాన కార్యదర్శి శివ, దాసరి ఆనంద్, పట్టణ యువమోర్చా అట్ల దిలీప్ కుమార్‌లు డీఎస్పీని కలిసి శుభాభినందనలు తెలిపారు. డిఎస్పీకి గూడూరు డివిజన్లోని ప్రజా సమస్యలపై స్పందించి పరిష్కరించాలని వినతిపత్రం అందించారు.

## చెట్లు నాటండి పర్యావరణాన్ని కాపాడండి

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పుత్తూరు పట్టణంలోని ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం వన మహోత్సవ నిర్వహించారు. కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ పి ఏకాంబరాచారి, ఫారెస్ట్ రేంజ్ అధికారులు మాధవి, మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎం రెడ్డి, మున్సిపల్ చైర్మన్ హరి ర్యాలీ నిర్వహించి కళాశాల ఆవరణంలో పుత్తూరు రేంజ్ ఫారెస్ట్ అధికారులు చెట్లను విద్యార్థులందరికీ చేత ప్రతిజ్ఞ చేయించారు కళాశాల



ప్రాంగణంలో దాదాపు 50 మొక్కలు నాటి పూర్తిగా అటవీశాఖ అధికారులు తగిన విధంగా నీళ్లు పోసి ప్రతి ఒక్కరూ వృక్షాలను నాటాలని వృక్షో రక్షిత రక్షితః వృక్షాలను మనం కాపాడితే వృక్షాలు మనప్రాణాలు కాపాడుతాయని మున్సిపల్ కమిషనర్ విద్యార్థులకు సందేశం ఇచ్చారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్, పుత్తూరు మున్సిపల్ చైర్మన్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వన మహోత్సవం గురించి విద్యార్థులకు చక్కటి సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అపరంజి, మున్సిపల్ అధికారులు డీఈ, ఏఈలు. ఫారెస్ట్ రేంజ్ అధికారులు, కళాశాల సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అమర్నాథరెడ్డిని కలిసిన డీఎస్పీ



**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఇటీవల బదిలీపై వచ్చిన పలమనేరు డి.ఎస్.పి ప్రభాకర్ స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూల బుకే అందించారు. అనంతరం కొద్దిసేపు ముట్టడించారు.

## స్విమ్స్ ఆధ్వర్యంలో కాన్సర్ పరీక్షలు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** స్విమ్స్ బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ ఆధ్వర్యంలో గురువారం పెళ్లకూరు మండల పిహెచ్ సి పరిధిలోని పునబాక,శిరసనంబేడు సచివాలయాల్లో గురువారం ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోంది.ఇందులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ రెండు క్యాంపుల్లో విశేషంగా ప్రజలు విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో పెళ్లకూరు పిహెచ్ సి మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ ఎస్.సుజాత, డాక్టర్ ఉమ, స్విమ్స్ శ్రీ బాలాజీ



ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ చైతన్య భాను, డాక్టర్ హరిత, సర్పంచులు తుపాకుల చిత్ర, గుంటమడుగు పెంచలయ్య,పంచాయతీ కార్యదర్శి మధుమోహన్, వసంత్ నర్సింగ్ సిబ్బంది, స్థానిక వైద్య సిబ్బంది,ఎంల్ హెచ్ పిలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## వృద్ధ మహిళకు వస్త్రాలు పంపిణీ

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండల కేంద్రంలోని వాకాడు మండల కేంద్రంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవస్థానం వద్ద వృద్ధ మహిళ థర్భా శారదమ్మకు శ్రీ సీతారామ థార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఒంగోలులోని సాయి ధన్వంతరి ప్రథమ చికిత్స కేంద్రం గ్రామీణ వైద్యులు దీవి కిషోర్ బాబు, మాధవి,రసజ్ఞలు 3500 విలువచేసే వస్త్రములు అందజేశారు. ఈ సందర్భంగా వేదాంతం యుగంధర్ మాట్లాడుతూ యాచక వృత్తితో జీవనం కొనసాగిస్తున్న థర్భా శారదమ్మకు వస్త్రములు ఇవ్వడం సంతోషమనీ దాతలకు అభినందనలు తెలియజేశారు. సంస్థ ప్రతినిధి దీవి అనంతబాబు మాట్లాడుతూ భిక్షాటనతో జీవిస్తూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న థర్భా శారదమ్మ పరిస్థితులను అమలాంభా సమేత పరిపూర్ణానంద స్వామి, సులభాదేవిల ద్వారా తెలిసాయని, వెంటనే దాతలను సంప్రదించగా కిషోర్ బాబు కుటుంబ సభ్యులు స్పందించి వస్త్రములను,రొఖ?ం అందజేశారని, ఇదేవిధంగా మునుముందు దాతల దాతృత్వంతో మరెన్నో కార్యక్రమాలు చేయడానికి సంస్థ ప్రతినిధులు సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా దాతలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో సులభాదేవి,కుంచెం కొండయ్య, కుంభాల మస్తానయ్య, పారా హేమంత్ కుమార్ శర్మ, కోన సాయిబాబు శర్మ తదితరులు పాల్గొన్నారు.



## వాతావరణ కాలుష్య నివారణకు చెట్లు పెంచడమే మార్గం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణ సమీపంలోనే మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టారని




సుమారు100 మంది నుండి150 మొక్కలను రోడ్డు ఇరువైపులా నాటారనికళాశాల కరస్పాండెంట్ ఎం.రవీంద్ర బాబు తెలిపారు. పలువురు మాట్లా డుతూ వాతావరణ కాలుష్య నివారణకు మొక్కలను నాటి వాటిని పెంచడమే మార్గమని కావున హరిత విప్లవానికి నాంది పలకాలని ఉద్భోదించారు. వేప, అల్లనేరేడు, మొదలగు చెట్లను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నాటారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎం.రవీంద్ర బాబుతో పాటు చైర్మన్ ఎం. ఆర్ సునీల్, డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీకాంతరెడ్డి, ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఇంచార్జ్ కిషోర్, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి స్థలం ఆక్రమణ

**ఇదేమని అడిగితే దౌర్జన్యం...**

**ఫోటోలు తీస్తున్న మీడియా పై దౌర్జన్యం**

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని పుదిపట్ల గ్రామపంచాయతీ మిట్టూరు గ్రామంలో గతంలో అంగన్‌వాడి సెంటర్‌కు స్థలం లేకపోవడంతో కుమ్మరి రెడ్డెప్ప తన అనుభవంలో గల భూమిని రెండన్నర సెంట్లు అంగన్‌వాడి సెంటర్‌కు ఇవ్వడం జరిగింది.అక్కడ అంగన్ వాడి సెంటర్ నిర్మాణము చేపట్టి భవనం పూర్తై ప్రారంభ కార్యక్రమం కూడా జరిగింది. అంగన్ వాడి పిల్లకు ప్రక్కనే మరుగుదొడ్లు నిర్మాణం కోసం కొంతస్థలాన్ని వదులుకోవడం జరిగింది. ఆ స్థలంలో పిల్లలకు మరుగుదొడ్లు నిర్మాణం చేయించాలని గ్రామస్తులు అనుకున్నారు.ఐతే అదే గ్రామానికి చెందిన బి.రాజన్న అను వ్యక్తి సదరు అంగన్ వాడి మరుగుదొడ్ల కొరకు ఏర్పాటు చేసిన స్థలంలో తన రాజకీయ బలాన్ని ఉపయోగించి సిమెంటు రోడ్డు ఏర్పాటు చేసుకున్నారు. ఈ విషయం పై అంగన్ వాడి కార్యకర్తను,సూపర్ వైజర్ ను వివరణ అడిగితే అతను మరుగుదొడ్లకు స్థలం ఇస్తానని చెప్తున్నాడు.అని అన్నారు గత ఐదారు సంవత్సరాలుగా ఇదే విధంగా చెప్తున్నారని ఈ విషయం చౌడేపల్లి భారతీయ జనతా పార్టీ మండలాధ్యక్షులు కడియాల మనోహర్ కు తెలిసి,అతను,అతనితో పాటుగా జిల్లా కిషాన్ మోర్చా ఐటి సెల్ కన్వీనర్ గంధోడి ప్రవీణ్ ,స్థలదాత కుమ్మరి రెడ్డెప్ప అక్కడికి వెళ్ళి రాజన్నను అడుగగా మీరు ఏమిచేస్తారో చేసుకోండి,ఎవడైనా వస్తే ఇక్కడే నరికేస్తాం అంటూ మాట్లాడినారు. ఈ విషయంపై బిజేపి నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ అంగన్ వాడి స్థలాన్ని ఆక్రమించడమే నేరం కనుక వెంటనే రెవిన్యూ అధికారులు సంబందిత స్థలాన్ని సర్వేచేసి ఆక్రమణ స్థలం అంగన్ వాడి పిల్లలకు మరుగుదొడ్లు కట్టుకునేలా చర్యలు తీసుకోవాలని, ఫోటోలు తీసుకుంటున్న మీడియాపై కూడా దౌర్జన్యంగా మాట్లాడి ఫోన్ లాక్కొవడానికి ప్రయత్నం చేశారని బిజేపి మండలాధ్యక్షులు అన్నారు.



## టీటీడీకి 16 ద్విచక్ర వాహనాలు విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారికి చెన్నైకి చెందిన టివిఎస్ మోటార్స్ ఎండి వేణు సుదర్శన్ శుక్రవారం టీటీడీకి 16 ద్విచక్ర వాహనాలను విరాళంగా అందించారు. ఆలయం వద్ద ఈ వాహనాలకు జరిగిన పూజలో టీటీడీ ఈఓ జె శ్యామలరావు, అదనపుఈఓ సిహెచ్ వెంకయ్య చౌదరి పాల్గొన్నారు. అనంతరం దాత వారికి వాహనాల తాళాలను అంద జేశారు. 16 ద్విచక్ర వాహనాలలో 15ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనాలు ఉన్నాయి. ఈ వాహనాల ధర దాదాపు రూ.22 లక్షలని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల డిఐ సుబ్రహ్మణ్యం, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



## శ్రీవారిని దర్శించుకున్న మాజీ మంత్రి మెరుగ

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని మాజీ మంత్రి మెరుగు నాగార్జున దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం విఐపి విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారి పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగ నాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అంద జేసి పట్టు వస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల మాజీ మంత్రి మెరుగు నాగార్జున మీడియాతో మాట్లాడుతూ పొలిటికల్ పార్టీల్లో చేరికలు, పార్టీలు వీడి మీరొక పార్టీకి పోవడం సర్వ సాధారణమేనన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ పార్టీ అధికారంలో రావడం ఖాయం, జగన్ సీఎం అవ్వడం ఖాయమని స్పష్టం చేశారు. బాధ్యత లేని పరిపాలన సీఎం చంద్రబాబు చేస్తున్నారని విమర్శలు చేశారు. ఇచ్చిన హామీ నెరవేర్చ కుండా ప్రజలను ఇక్కట్లకు, కష్టాలకు గురి చేస్తున్నారని తెలిపారు.



## అర్బన్ సీఐని కలిసిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పుంగనూరు పోలీస్ స్టేషన్ నందు సీఐ శ్రీనివాసులను శుక్రవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలవేసి శాలువాతో సన్మానించారు. రాష్ట్ర దళిత సంఘం అధ్యక్షులు ఎన్ శంకరప్ప మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు సంబంధించిన చిన్న చిన్న కేసుల ను పరిష్కారం చేయడానికి కృషి చేయాలన్నా రు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు రాష్ట్ర సెక్రెటరీ గంగప్ప రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ జిల్లా అధ్యక్షులు సుబ్రహ్మ ణ్యం రాష్ట్ర కమిటీ మెంబర్ కృష్ణప్ప, జిల్లా యూత్ అధ్యక్షులు చిట్టి రెడ్డిపల్లి వెంకటేశు జిల్లా యూత్ ఉపాధ్యక్షులు భార్గవ్, జిల్లా యూత్ సెక్రెటరీ పిటి ప్రభు, దళిత నాయకులు రమణ పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మండలం,చెక్కునత్తం గ్రామంలో నూతన సీసీ రోడ్డుకి టీడీపి నాయకులు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, నియోజ కవర్గ ఇన్చార్జి పి.ఎస్.మునిరత్నం, మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ టీడీపీ హయంలో పల్లెల రూపురేఖలు మారి పోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గోపీనాథ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, చెక్కునత్తం మణి, జెకె సంతోష్, మురళీ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



## వేమాలమ్మ జాతరలో తెలుగుదేశం నాయకులు

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం మంగళపురి వేమాలమ్మ అమ్మవారి కొలుపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, కన్నాలి ప్రతాప్ రెడ్డి, పచ్చ శ్రీనివాసులు, నాగమల్లి దుర్గాప్రసాద్, వినయ్, ప్రవీణ్, వెంకట, ఖాదర్, వంశీ, పవన్ పాల్గొన్నారు. అనంతరం గ్రామస్తులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.



## ఘనంగా ఢిల్లీ బాబు జన్మదినం వేడుకలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి కోపరేటివ్ టౌన్ బ్యాంక్ డైరెక్టర్ మాజీ ఢిల్లీ బాబు జన్మదిన సందర్భంగా టౌన్ తెలుగు యువత వైస్ ప్రెసిడెంట్ వంకాయల సిద్ధలయ్య ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం నాయకులు వాకచర్ల గుర్రప్ప శెట్టి పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కులమతాలకు అతీతంగా వన మహోత్సవం

### ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్



**కుప్పం, మేజర్‌న్యూస్:** కులమతాలకు అతీతంగా వనమహోత్సవాన్ని జరుపుకోవాలని టిడిపి కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నడుమూరు సమీపంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, కడా ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, ఐఎఫ్ఎస్ సుమన్, నాగేశ్వరరావు, డీఎఫ్ఓ చైతన్య, టిడిపి నియోజకవర్గ అధ్యక్షులు పి.ఎస్.మునిరత్నం తదితరులు పాల్గొని అటవీ శాఖ అధికారులు ప్రదర్శించిన ప్రదర్శనను తిలకించారు. వనమహోత్సవ శుభా కాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి ఒక్క విషయంలోనూ ఒక విజన్‌తో ముందుకు వెళ్తున్నారన్నారు. ప్రభుత్వం ఏ కార్యక్రమాన్ని చేపట్టిన ప్రజల భాగస్వామ్యం ఉంటేనే సమాజాన్ని మార్చగలం అన్న నమ్మిన వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. చంద్రబాబు గతంలో శ్రమదానం, జన్మభూమి అనే కార్యక్రమానికి శ్రీకరం చుట్టారని శ్రమదానం, జన్మభూమి కార్యక్రమాల్లో గ్రామాలలో అనేక అద్భుతాలు తీసుకొచ్చారన్నారు. ప్రభుత్వ సహకారంతో మన గ్రామాన్ని బాగు చేసుకోవాలన్న బాధ్యత ప్రతి పౌరుడికి రావాలన్న ఉద్దేశంతో కార్యక్రమాన్ని చంద్రబాబు తీసుకొచ్చారన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అనే అంశాన్ని గుర్తు పెట్టుకొని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి హరిత ఆంధ్రప్రదేశ్‌కు సహకరించాలని పిలుపు చ్చారు. కార్యక్రమంలో టిడిపి నేతలు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ముగిసిన కృష్ణాష్టమి వేడుకలు

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** బంగారుపాళ్యం మండల కేంద్రం లోనీ గత వారంరోజులుగా త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకలు శుక్ర వారం ఊరేగింపుతో ముగిశాయి. త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక బంగారుపాళ్యం కమిటీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణుడి ప్రతిమను శ్రీకృష్ణ జన్మాష్టమి రోజు 26న సోమవారం బంగారు పాళ్యం రాజావీధి సెంటర్‌లో వేదిక నిర్మించి, కొలువు తీర్చి,స్వామికి ప్రతి రోజు ఉదయం సాయంత్రం జ్ఞాన రీత్యా నిత్య పూజలు, భగవద్గీత శ్లోక పారాయణం చేసి 5వ రోజుశుక్రవారం శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు కార్యక్రమం రాజా వీధి వేదిక వద్ద నుండి ఓటికే రోడ్, పోస్టు ఆఫీస్ వీధి,తగ్గ వారిపల్లి మీదుగా మేదర్ వీధి నెహ్రూ తిరిగి రాజావీధిలోని వేదిక వద్దకు సాయంత్రం 5గంటలకు చేరుకున్నది. ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ ఎం.బి.కృష్ణ మూర్తి, సర్పంచ్ ఎం.బి.ఉమాదేవి పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సమితి–ఇందూ జ్ఞాన వేదిక – బంగారుపాళ్యం కమిటీ అధ్యక్షులు డి.బాలాజీ, పి.ధనుంజయ, సభ్యులు ఉమాశంకర్, విమలమ్మ, వాణీశ్రీ, లత, చాముండేశ్వరి, చిట్టెమ్మ, సాయి, సిద్ధార్థ, చటర్జీ, హర్ష వర్ధన్, హేమంత్, రామతులసి, భానుమతి, రెడ్డెమ్మ, శాంతమ్మ, భాస్కర్, అశోక్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## వన మహోత్సవంలో ఎమ్మెల్యే



**నాయుడు పేట, మేజర్‌న్యూస్:** పట్టణంలోని నగర్ లేఅవుట్ నందు వన మహోత్సవంలో ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ మన ఇంటి చుట్టు పరిసరాలను ప్రతి ఒక్కరు చెట్టు నాటి పచ్చదనంగా ఉంచుకోవాలని తెలియజేశారు. నియోజకవర్గంలో 8.9శాతం అడవులు మాత్రమే ఉన్నాయని, ఈ కార్యక్రమం ద్వారా నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయాలని, అదేవిధంగా నాయుడుపేట పట్టణంలో బిఎంఆర్ నగర్‌లో ఒక మున్సిపల్ పార్కును ఏర్పాటు చేస్తానని, అదేవిధంగా సూళ్లూరు పేట పట్టణం నందు ఒక మున్సిపల్ పార్కు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ వర్యులు నెలవల సుబ్రహ్మణ్యం , నాయుడుపేట మాజీ ఏఎంసి చైర్మన్ శిరసనంబేటి విజయభాస్కర్ రెడ్డి, నాయుడుపేట పట్టణ వైస్ చైర్మన్ 786 రఫీ, నాయుడుపేట పట్టణ మాజీ చైర్మన్ మైలారి శోభారాణి, ఓజిలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్‌నాయుడు, నాయుడుపేట మండల టీడీపీ అధ్యక్షులు చంద్రా రెడ్డి, పెళ్లకూరు మండల టీడీపీ అధ్యక్షులు కృష్ణయ్య, దొరవారిసత్రం మండల టీడీపీ అధ్యక్షులు శ్రీనివాసులు నాయుడు, పసల గంగా ప్రసాద్, సుబ్బారావు, మైలారి రాజశేఖర్ పాల్గొన్నారు.

# మొక్కలు నాటడం వాటిని పరిరక్షించడం మనందరి బాధ్యత

### తెలుగుదేశం నేత జి.విజయ్ కుమార్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు హరితాంధ్ర వన మహోత్సవ కార్యక్రమం శ్రీకాళహస్తి పట్టణం బాలికల జూనియర్ కాలేజీలో శ్రీకాళహస్తి అటవీ శాఖ వారు వన మహోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు విజయ కుమార్. ఎంపీడీవో ను ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ మొక్కలు నాటడం వాటిని సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని ప్రతి ఒక్కరూ వారి వారి పుట్టినరోజులు సందర్భంగా శుభకార్యాలు సందర్భంగా ప్రతి ఒక్కరూ వారి జీవిత కాలంలో వీలుపడినన్ని మొక్కలు నాటి వాటిని పరిరక్షించుకోవాలని కోరారు. ఈ ప్రకృతి వైపరీత్యాలు కాలానుగుణంగా వర్షాలు కురవకపోవడం పర్యావరణంలో మార్పులు రావడం గమనిస్తున్నామని. కీర్తిశేషులు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి అటవీ శాఖ మాత్యులుగా ఉన్నప్పుడు శ్రీకాళహస్తి నియోజకవర్గం పూర్తిగా పచ్చదనంతో ఉండేటట్లు అనేక కార్యక్రమాలు చేశాడని లక్షలాది చెట్లను నాటించాడని కొండలపై చెట్ల గింజలు హెలికాప్టర్ తో చల్లించాడని తద్వారా కొండలంతా పచ్చగా ఉన్నాయని రోడ్ల పక్కన అంతా చెట్టు నాటించాడని కాలేజీ గ్రౌండ్లలో మొక్కలను నాటించాడు అవి తిరిగి పెద్దవై తద్వారా ఆ ప్రదేశాలంతా చల్లగా ఆహ్లాదకరంగా ఉన్నాయని తెలియజేశారు. బొజ్జల గోపాల కృష్ణారెడ్డి కుమారుడు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కూడా పర్యావరణానికి పచ్చదనానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాడని తెలిపారు. కొంతమంది పుట్టినరోజులు సందర్భంగా పర్యావరణాన్ని నాశనం చేస్తున్నారని వారందరూ కూడా దయవుంచి ప్రతి ఒక్కరు ఆ రోజు ఒక మొక్క నైన నాటాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మీరందరూ కూడా మీ ఇండ్ల దగ్గర ముఖ్యమైన ప్రదేశాలలో మొక్కలను నాటాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సిబ్బంది. ఎంపీడీవో, కాలేజి సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే నెలవల



**ఓజిలి, మేజర్‌న్యూస్:** ఓజిలి మండల పరిధిలోని చిలమాను చేను గురుకుల పాఠశాలను, హైస్కూలును శుక్రవారం సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అకస్మిక తనిఖీ చేశారు. బాలుర గురుకుల పాఠశాలను, హైస్కూలను సందర్శించారు. ఈ క్రమంలోనే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. చుట్టుపక్కల పరిసరాలను పరిశీలించి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. వసతి, భోజనం, తాగు నీరు, ఇతర సమస్యలను గురించి పిల్లలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని ఉపాధ్యాయులతో కూడా మాట్లాడారు.విద్యార్థులతో ముచ్చటించిన ఎమ్మెల్యే పాఠశాలలో ఉన్న సమస్యలపై ఆరా తీశారు. రెగ్యులర్‌గా క్లాస్లు జరుగుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నా రు. ఉదయం టిఫిన్, ఆహారం ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంట గదికి వెళ్లి పరిసరాలు పరిశీలించారు.అప్పుడే వండిన ఆహారాన్ని కూరాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలనీ.నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ప్రతి రోజూ పెడుతున్న టిఫిన్, కూరల గురించి ఆరా తీశారు.అనంతరం విద్యార్థులు ఎంత మంది, స్టాఫ్ ఎంత మంది ఉన్నారు. విద్యార్థులకు సరిపడ ఉపాధ్యాయులు ఉన్నారా అని ప్రిన్సిపాల్ సింహాద్రి జ్యోతి ప్రసాద్, హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు అనసూయని అడిగి తెలుసుకున్నారు. మౌలిక వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు, ప్రిన్సిపల్ సింహాద్రి జ్యోతి ప్రసాద్ ఎమ్మెల్యేకి ప్రహరీ నిర్మించాలని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ కోరారు. ఎమ్మెల్యే స్పందించి పాఠశాలకు కావలసిన ప్రహరీ ఏర్పాటుకు కృషి చేస్తానని విద్యార్థులకు తెలియజేశారు. ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాట్లాడుతూవిద్యార్థులకు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించేలా ఉపాధ్యాయులు దృష్టి సారించాలని సూచించారు. పాఠశాలలో కావల సిన సౌకర్యాలను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎమ్మెల్యేకు వివరిం చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్ కుమార్ నాయుడు, మహిళా అధ్యక్షురాలు పవిత్ర రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్, తెదేపా సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, బట్ల కనుపూరు తేదేపా సీనియర్ నేత రవీంద్రారెడ్డి,ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షులు షేక్ అలా బక్ష, తేదేపా సీనియర్ సగుటూరు యూనిట్ ఇంచార్జ్ బెల్లం ప్రభాకర్ నాయుడు,ఉప సర్పంచ్ గుర్రంకొండ తెదేప సీనియర్ నాయకులు వినోద్ కుమార్ నాయుడు, ఐటీడీపీ మండల అధ్యక్షులు నెల్లెం వినోద్ కుమార్, తిరుపతి పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుంటమడుగు కార్తీక్ రాజు, మధుసూదన్ రాజు, పరంధామ రాజు, వేణు, తెలుగుదేశం పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు జ్ఞాపికలు బహుకరణ

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** అల్లూరు ఆదిశేషారెడ్డి స్టేడియం లోజాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగాలి జనవిజ్ఞాన వేదిక మరియు హాకీ క్లబ్ ఆధ్వర్యంలో సంయుక్తంగా క్రీడాకారులకు వాకాటి రామమోహన్ సహకారంతో వివిధ రంగాల క్రీడాకారులకు జ్ఞాపికలు శుక్రవారంఅందజేశారు.ధ్యాన్ చంద్ పుట్టినరోజు సందర్భంగా హాకీ కోచ్ దీపు ఆధ్వర్యంలో హాకీ టోర్నమెంట్ నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.డాక్టర్ బ్రహ్మయ్య చిల్లకూరు ఎంఈఓ రావూఫ్ మాట్లాడుతూ ధ్యాన్ చంద్ హాకీలో ఒలంపిక్స్ నందు వరుసగా మూడుసార్లు బంగారు పతకాలు అందించారనీ అంత క్రమశిక్షణతో క్రీడాకారులందరూ ఎదగాలని. హాకీ టోర్నమెంట్ నిర్వహించిన దీపక్. ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో మూఢనమ్మకాలు పారదోలుతూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ జన విజ్ఞాన వేదిక క్రీడాకారులకు కూడా జ్ఞాపికలు అందజేయడం చాలా మంచి విషయమని. జే.వి.వి వారు ఎన్నో మంచి కార్యక్రమాలు చేయాలని ఆశిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జే.వి.వి. అధ్యక్షులు వేగూరు రాజేంద్రప్రసాద్, హాకీ కోచ్ దీపక్ ఆకాష్, నాగరాజు, చంద్రనీల్, రామమోహన్, సుబ్రహ్మణ్యం, గోపి, ఆనంద్, సుబ్బారావు, కోచ్ లు శంకర్, హర్ష, ధనంజయ,సీనియర్ హాకీ క్రీడాకారులు వివిధ రంగాల ఆటలకు చెందిన క్రీడాకారులు అందరూ పాల్గొన్నారు.



# తిరుపతి ఎయిర్ పోర్ట్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్‌కు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా సభ్యుడు పీసీ. రాయులు వినతి**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి ఎయిర్ పోర్టు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్, ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా సభ్యుడు డాక్టర్ పీసీ.రాయులు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ ని డాక్టర్ పీసీ.రాయులు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన తిరుపతి ఎయిర్పోర్టు అభివృద్ధిపై చర్చించారు. అలాగే డిల్లీ, ముంబాయిల నుంచి డైరెక్ట్ విమానాలను ప్రవేశపెట్టాలని, విజయవాడ నుంచి తిరుపతికి మరిన్ని విమానాలను పెంచాలని కోరారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ద్వారా గత 20 ఏళ్లుగా పేద, బలహీనవర్గాలకు చేస్తున్న సేవలను గురించి కలెక్టర్కు తెలియజేశారు. ట్రస్ట్ ద్వారా అందిస్తున్న సేవలను కలెక్టర్ ప్రశంసించి సేవలను కొనసాగించాలని తెలియజేశారు.



# వేప కుప్పంలో గ్రామకంఠం ఆక్రమణ... ఇరువర్గాల మధ్య ఘర్షణ

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రామచంద్రపురం మండలంలోని నెత్త కుప్పం రెవెన్యూ పరిధిలోని వేప కుప్పం గ్రామంలో ఓ వ్యక్తి గ్రామకంఠం ఆక్రమించుకుని పొలాలకు దారిని అడ్డగించాడు. దీంతో శుక్రవారం ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది స్థానికుల వివరాల మేరకు వేప కుప్పం గ్రామానికి చెందిన దొరస్వామి రెడ్డి గ్రామకంఠం ఆక్రమించుకొని దారికి అడ్డంగా గోడను నిర్మించడంతో మిట్ట వేప కుప్పానికి చెందిన పొలాలకు పోయే దారిని ఆక్రమించి గోడనునిర్మిస్తే తమ పొలాలకు ఎలా వెళ్లాలని ప్రశ్నించాడు. దీనిపై ఫోటో దృశ్యమైన దొరస్వామి రెడ్డి తన అనుచరులతో బట్టే చాముండేశ్వరులు, భట్టే పురుషోత్తంలపై ముకుమ్మడిగా దాడి చేశారు ఈ దాడిలో బట్టే చాముండేశ్వరులుకు బొటన వేలిపై గాయం కాగా పురుషోత్తం స్వల్ప గాయాలతో పోలీస్ స్టేషన్ చేరుకొని ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు ఇదేగాక గతంలో గ్రామకంఠం ఆక్రమణపై అనేక సార్లు వీఆర్వో బాబుకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నారు. బాబు గ్రామకంఠం ఆక్రమణపై చర్యలు తీసుకుని ఉంటే తమపై దాడు లు జరిగేవి కాదన్నారు. ఉన్నతస్థాయి అధికారులు స్పందించి గ్రామ కంఠం ఆక్రమణలు తొలగించి పొలాలకు దారి ఏర్పాటు చేయాలన్నారు.



# ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోండి

**విద్యార్థినులకు హితబోధ చేసిన చిత్తూరు ఎంపీ**
**సెంట్రల్ యూనివర్సిటీ, బీసీ హాస్టల్ ఏర్పాటుకు కృషి**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థినులు లక్ష్యాలను ఎంచుకొని, నైపుణ్యాన్ని పెంపొందించుకొని, తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు విద్యార్థులకు సూచించారు. చిత్తూరు లోని సావిత్రమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్స్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఆ కళాశాల ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్స్‌ను ప్రారంభించారు. అంతకు ముందు కళాశాలకు చేరుకున్న చిత్తూరు ఎంపీ కి కళాశాల ఫౌదర్ ఎన్.పి.యస్ వెంకటేశ్వర చౌదరితో కలిసి ఆ కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్ , వైస్ ప్రిన్సిపాల్ నరేంద్ర కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం చిత్తూరు పార్లమెంటు



సభ్యులు., వారితో కలిసి శ్రీ సావిత్రమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించారు.అక్కడ విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రసాదరావుకి ఆ కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్ , వైస్ ప్రిన్సిపాల్ నరేంద్ర కుమార్ కళాశాల అభివృద్ధిని ఎంపీకి తెలియజేశారు. అలాగే బుందేల్ ఖండ్ తరహాలో శ్రీ సావిత్రమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను వృద్ధి చేసేందుకు చొరవ చూపాలని కోరారు. ముఖ్యంగా విద్యార్థినులకు సంబంధించి బీసీ హాస్టల్ ను కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా చిత్తూరు కేంద్రంగా సెంట్రల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి, చిత్తూరు పార్లమెంటును విద్యా హబ్ గా తీర్చిదిద్దాలని, విద్యార్థుల ఉన్నతికి బాటలు వేయాలని విన్నవించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు దీనికి సంబంధించిన ప్రతిపాదనలను ఇప్పటికే ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. ముఖ్యమంత్రి కూడా తన విన్న పాన్ని మన్నించి, యూనివర్సిటీ ఏర్పాటుకు సానుకూలం గా ఉన్నారని ఆయన తెలియజేశారు. తాను ఎన్నికల



సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నానని చెప్పారు. బిసి హాస్టల్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసి పంపితే తప్పకుండా హాస్టల్ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ.అనంతరం ఆయన విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగించారు. ముఖ్యంగా విద్యార్థినులు ఆకర్షణకు లోనుకాకుండా క్రమశిక్షణతో విద్యనభ్యసించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రసాదరావు సూచించా రు. ప్రస్తుత ఆధునిక యుగంలో సాంకేతిక పరిజ్ఞానం బాగా అభివృద్ధి చెందిందని, దీన్ని అందిపుచ్చుకొని, తమ ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని తెలిపారు. అందుబాటులో ఉన్న అన్ని వనరులను విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అప్పుడే ఏ రంగంలో నైనా రాణించేందుకు వీలవుతుందని,నారీ శక్తిని చాటేందు కు దోహదపడుతుందని చిత్తూరు ఎంపీ వివరించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తండ్రి గురజాల చెన్నకేశవ నాయుడు, బిజెపి జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్ నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# అడవుల వల్లనే మానవాళి మనుగడ

**కుప్పం, మేజర్‌న్యూస్:** అడవులు, నదుల ద్వారా ప్రాణుల మనుగడ కొనసాగుతుందని, అడవుల సంరక్షణ బాధ్యత అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం కుప్పం నియోజకవర్గం నడిమూరులో జరిగిన జిల్లా స్థాయి వన మహోత్సవంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పాల్గొన్నారు. కలెక్టర్‌తో పాటు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కడ పీడీ వికాస్ మర్మత్, డి ఎఫ్ ఓ చైతన్య కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వన మహోత్సవం కార్యక్రమాలను జిల్లా, మండల, గ్రామ స్థాయిలో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కుప్పం నియోజకవర్గం లో జిల్లా స్థాయి వన మహోత్సవం నిర్వహించుకుంటు న్నామన్నారు.

**అడవులు వలన భూగర్భ జలవనరులు పెరుగుతాయి..**

కుప్పం నియోజకవర్గం పరిధిలో దాదాపు 38 శాతం అటవీ ప్రాంతం ఉందని, అడవులు ఉండడం వలన భూగర్భ జలవనరులు పెరుగుతాయన్నారు. తద్వారా నియోజకవర్గంలో మామిడి, టమోటా, పూల మొక్కలు పెంపకం జరుగుతున్నదన్నారు. సాధారణంగా అడవులు ఉన్న ప్రాంతాలలో నదులు ప్రవహిస్తుంటా యని, అడవులు, నదుల ద్వారా ప్రాణుల మనుగడ కొనసాగుతుందన్నారు.

**విద్యార్థి దశ నుండే పిల్లలు చెట్ల పెంపకంపై మక్కువ చూపాలి...** విద్యార్థి దశ నుండే పిల్లలు చెట్ల పెంపకం పై మక్కువ చూపాలని, అడవులను రక్షించుకోవాలన్నారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ వన మహోత్సవ కార్యక్రమాన్ని మతాలకతీతంగా జరుపు కోవలసిన పండుగలా భావిస్తున్నానని, అందరూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని కోరుతున్నానన్నారు. ప్రజల భాగస్వామ్యం ఉంటేనే సమాజాన్ని మార్చగలమని



ముఖ్యమంత్రి నమ్మకమని, ప్రతి అంశంలో దూర దృష్టితో ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటారని, ప్రజల భాగస్వామ్యం ఉంటేనే సమాజాన్ని మార్చగలం అని నమ్మిన వ్యక్తి అని అన్నారు. ముఖ్యమంత్రి గతంలో శ్రమదానం, జన్మభూమి కార్యక్రమాలను నిర్వహించి ప్రభుత్వ సహకారంతో గ్రామ ప్రజల భాగస్వామ్యంతో అద్భుతమైన మార్పులు తీసుకు వచ్చారన్నారు. అదే స్ఫూర్తిని అందరూ కొనసాగించాలన్నారు. నేటి బాలలే రేపటి పౌరులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని హరితాంధ్ర ప్రదేశ్‌గా రూపుదిద్దే దిశగా అడుగులు వేయాలన్నారు. పుట్టిన రోజు సందర్భంగా ఒక మొక్కను నాటడం అలవాటుగా చేసుకోవాలన్నారు. ఎంజీఎన్ఆర్ఈజీ కింద మొక్కలు నాటించడం ద్వారా మరింత అద్భుతమైన ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందని, ఆ దిశగా కృషి చేయాలని కలెక్టర్ ను కోరారు.

**ప్రాణవాయువును అందిస్తున్నవి మొక్కలు...** వెలకట్టలేని ప్రాణవాయువును అందిస్తున్నవి చెట్లు అని వాటిని నాటడంతో పాటు సంరక్షించుకోవాలన్నారు. ప్రకృతిని మనం రక్షిస్తే ప్రకృతి మనల్ని రక్షిస్తుందన్నారు. నర్సరీల ద్వారా ఉచితంగా మొక్కలను సరఫరా చేయాలని డిఎఫ్ఓ ను కోరారు. కోతుల బెడద ఎక్కువగా ఉందని, పొలాలను నాశనం చేస్తున్నాయని, అడవులలోనే మంకీ హాస్టల్ వంటివి ఏర్పాటు చేసి కట్టడి చేయాలని కోరారు.

**ఏకో టూరిజంను పెంపొందించడం ద్వారా అటవీ శాఖకు, ప్రజలకు ఆదాయం...**

అటవీ ప్రాంతాలలో మనోహరమైన ప్రదేశాలు ఎన్నో ఉన్నాయని ఎకో టూరిజంను పెంపొందించడం ద్వారా అటవీ శాఖకు, ప్రజలకు ఆదాయం చేకూరుతుందన్నారు. కడ పి డి వికాస్ మర్మత్ మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గం అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ముఖ్యమంత్రి 17 రకాల సెక్టార్లను ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో సంక్షేమం, అభివృద్ధి అంశాలతో పాటు అటవీ పరిరక్షణను ఒక అంశంగా చేర్చారన్నారు. అడవుల వల్లనే మానవాళి మనుగడ ఉందని ముఖ్యమంత్రి బలంగా నమ్మి, అటవీ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. నడియాల ఎకో టూరిజం చాలా అద్భుతంగా ఉందని, ప్రపంచ ప్రమాణాలతో అభివృద్ధి చేసి టూరిజం ను అభివృద్ధి చేస్తామన్నారు. నియోజకవర్గంలో అడవుల పరిరక్షణకు, మొక్కల పెంపకంకు కడ తరఫున కృషి చేస్తానన్నారు.

**వన మహోత్సవ కార్యక్రమాన్ని మతాలకతీతంగా జరుపుకోవలసిన పండుగ...** డిఎఫ్ఓ చైతన్య కుమార్ రెడ్డి మాట్లాడుతూ వన మహోత్సవంను ప్రతి సంవత్సరం నిర్వహించుకుంటున్నామని, 1950 సం.లో అప్పటి కేంద్ర మంత్రి మున్షి ప్రారంభించారన్నారు. వన మహోత్సవం అంటే వనాల పండుగ అని, ప్రతి ఒక్కరూ అడవుల పరిరక్షణ, మొక్కలు నాటడంలో మమేకమై ఒక ప్రజా ఉద్యమం ఈ పండుగను జరుపుకోవాలన్నారు. ముఖ్యమంత్రి నియోజకవర్గంలో వన మహోత్సవం నిర్వహించుకోవడం ఒక శుభ సూచకమని, ప్రభుత్వ



ఆదేశంతో రాష్ట్రంలో దాదాపు ఒక కోటి మొక్కలు నాటేలా ప్రతిజ్ఞ బూనామని, ఇందులో మన జిల్లాలో 5 లక్షల మొక్కలు నాటవలసి ఉందని తెలిపారు. మొక్కలు నాటడం, అడవుల సంరక్షణ పై ప్రజలకు అవగాహన కల్పించి ప్రకృతిని కాపాడడంలో అటవీ శాఖ పునరంకితం అవుతుందని అన్నారు. ఈ సందర్భంగా వన మహోత్సవం సందర్భంగా అటవీ శాఖ వారు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులను అందజేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా విచ్చేసిన ప్రతి ఒక్కరూ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పిసిసిఎఫ్ గుంటూర్ ఆర్ కె సుమన్, నాగేశ్వర రావు చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, తిరుపతి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తిరుమలలో పచ్చదనాన్ని పెంపొందించాలి :ఈఓ

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో భక్తులకు మరింత ఆహ్లాదకర ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించేందుకు పచ్చదనాన్ని పెంపొందించాలని టీటీడీ ఈవో శ్యామల రావు పిలుపునిచ్చారు. టీటీడీ అటవీ విభాగం ఆధ్వర్యంలో జరిగిన వన మహోత్సవంలో ఈవో, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి శుక్రవారం నాడు తిరుమల పద్మావతి విశ్రాంతి భవనం ప్రాంగణంలో మాను సంపంగి "స్థల వృక్షం" నాటారు. ఈవో మీడియాతో మాట్లాడుతూ, టీటీడీ అటవీ విభాగం పరిధిలో రెండు వేలు, రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో 12 వేల మొక్కలు నాటనున్నట్లు తెలిపారు. తిరుమలలో "సీడ్ బౌల్ కాన్సెప్ట్" ద్వారా ఆధునిక సాంకేతికతను ఉపయోగించి మొక్కలు నాటే కార్యక్రమాన్ని శాశ్వతంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. టీటీడీ ఆయుర్వేద కళాశాల, ఆసుపత్రి ఉన్నందున, ఈ సంస్థలకు అవసరమైన ఔషధ మొక్కలను ప్రత్యేకంగా తిరుమలలోని కాటేజీల సమీపంలో అభివృద్ధి చేస్తాం "అని కూడా ఆయన తెలిపారు. కాగా టీటీడీ అటవీ విభాగం ఆధ్వర్యంలో తిరుమలలోని వివిధ ప్రదేశాలలో వందలాది మాను సంపంగి (మాగ్నోలియా చంపాకా), చందనం (సంతాలమ్ ఆల్బమ్) మరియు సీతా అశోక (సరకా అసోకా) మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో టీటీడీ డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శ్రీనివాసులు, డిప్యూటీ ఈవోలు భాస్కర్, ఆశాజ్యోతి, హెల్త్ ఆఫీసర్ మధుసూధన్ ప్రసాద్, ఇతర అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.



## బ్యాట్మెంటన్ పీవీ సింధుకి సన్మానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రపంచ క్రీడా దినోత్సవం సందర్భంగా ప్రముఖ బ్యాడ్మింటన్ ప్లేయర్ పివి సింధును తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ మేరకు విజయవాడలో ఆమెను కలిసి రాబోయే రోజుల్లో దేశానికి మరెన్నో పతకాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంపురి భాస్కర్ యాదవ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు 35వ డివిజన్ కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ పాల్గొన్నారు.



## రెండు వేర్వేరు సంఘటనల్లో ఐగుగురు స్మగ్లర్లు అరెస్ట్

**28 ఎర్రచందనం దుంగలు, మూడు వాహనాలు స్వాధీనం**

**పుత్తూరు, మేజర్ న్యూస్:** వడమాలపేట, పూతలపట్టు పరిసరాల్లో 28 ఎర్రచందనం దుంగలు, మూడు వాహనాలను స్వాధీనం చేసుకుని, 5గురు ఎర్రచందనం స్మగ్లర్ల ను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ఆదేశాల మేరకు... టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డికి చెందిన టీమ్ లు కూంబింగ్ చేపట్టారు. ఆర్ఎస్ఐ వై.విశ్వనాథ్ టీమ్ పుత్తూరు సెక్షన్‌లోని వడమాలపేట అటవీప్రాంతంలో జరిగిన కూంబింగ్ లో గురువారం 26 ఎర్రచందనం దుంగలు, ఒక ట్రక్, మరో కారు స్వాధీనం చేసుకున్నారు. స్మగ్లర్లను చుట్టి ముట్టే ప్రయత్నంలో నలుగురు పట్టుబడగా, మిగిలిన వారు తప్పించు కున్నారు. అరెస్టయిన వారిలో తమిళనాడు తిరువన్నామలై జిల్లాకు చెందిన ముగ్గురు తిరువళ్లూరు జిల్లాకు చెందిన ఒకరు ఉన్నారు. మరో సంఘటనలో ఆర్ఎస్ఐ విష్ణు వర్ధన్ కుమార్ చిత్తూరు-కడప హైవేలోని పూతలపట్టు సమీపంలోని రంగంపేట వద్ద రెండు ఎర్రచందనం దుంగలను కారులో తరలిస్తుండగా టాస్క్ ఫోర్స్ పోలీసులు అడ్డుకున్నారు. వారిని చుట్టుముట్టగా ఒక వ్యక్తి పట్టుబడ్డాడు. మిగిలిన వారు పారిపోయారు. కారుతో పాటు రెండు దుంగలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వ్యక్తిని అన్నమయ్య జిల్లాకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. పారిపోయిన వారి కోసం గాలిస్తున్నారు. రెండు కేసులను టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ లో నమోదు చేయగా, ఎస్ఐ రఫీ దర్యాప్తు చేస్తున్నారు.



## ఎట్టకేలకు సమాచార హక్కు చట్టం 2005 బోర్డు ఏర్పాటు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం తహసీల్దార్ కార్యాలయం నూతన కార్యాల యం ఏర్పాటు చేసి సుమారు మూడు సంవత్సరాలు గడిచింది.ఐతే అప్పటి నుండి కార్యాల యంలో సమాచార హక్కు చట్టం 2005 బోర్డుకు నోచు కోలేదు. ఐతే ప్రస్తుతం నూతనంగా వచ్చిన తాహశిల్దార్ హనుమంతు నాయక్ చొరవతీసుకొని తక్షణం బోర్డు ఏర్పాటు చేయాలని సూచించడం జరిగింది. తాహశిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగి తన విధి నిర్వహణలో పారదర్శకత,జవాబుదారీతనం ఉండాలని,అందుకోసరమే కేంద్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టాన్ని ఏర్పాటు చేసిందని, గతంలో ఎలా పనిచేశారో నాకు తెలియదు ఐతే ఇకమీదట ఎవరైనా సమస్యఅని వస్తే వాళ్ళను కూర్చొబెట్టి సమస్యను విని పరిష్కారం చూపాలన్నారు.

## అలిపిరి ఎస్ఐగా సుమతి



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** అలిపిరి పోలీస్ స్టేషన్ ఎస్ఐగా పి. సుమతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె మహిళా(దిశ) పోలీస్ స్టేషన్లో, ఎస్వీ యూనివర్సిటీ పరిధిలో, క్రైమ్ స్టేషన్లలో విధులు నిర్వహించి, ఎన్నికల సమయంలో అనంతపురం జిల్లాలో పనిచే శారు. ప్రస్తుతం బదిలీపైనా తిరుపతికి రావడం జరిగింది. ఎస్ఐ సుమతీని స్టేషన్ సిబ్బంది, పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎస్ఐకు సన్మానం

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** వెదురుకుప్పం సబ్ ఇన్స్పెక్టర్గా బాధ్యతలు చేపట్టిన వెంకట సుబ్బయ్యను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శిముని చంద్రారెడ్డి శుక్రవారం సన్మానించి సత్కరించారు. మండలంలో సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేయాలని ఎస్సైని కోరారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి, తెలుగు తమ్ముళ్లు జయరామిరెడ్డి, ధర్మారెడ్డి, హేమ శేఖర్ రెడ్డి, వెంకటాద్రి నాయుడు, శేషాద్రి రెడ్డి, భాస్కర్ రెడ్డి, ముని కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



## చెంబేడులో వైద్య బృందం తనిఖీలు

**పెళ్లకూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని చెంబేడు,కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను వైద్య ఆరోగ్య శాఖ బృందం డిపిఎంఓ శ్రీనివాస్ రావు, డిపిఓ ప్రకాష్,నర్సింగ్ అధికారిణి బేబిరాణిలు చేరుకొని తనిఖీలు చేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, వైద్యులు సిబ్బంది పనితీరును పరశీలించారు.ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు సూచనలు అందించారు.ప్రభుత్వ ఆస్పత్రిలో కాన్పులు,రికార్డులు నిర్వహణ అంశాలపై ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గర్భిణీల గుర్తింపు,వారికి అందింస్తున్న వైద్య సేవలు హై రిస్క్ కేసులు వంటి వాటిపై ఆరా తీశారు.వైద్యులు పోలంరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్ లు తదితరులు ఉన్నారు.



## మత్తు పదార్థ రహిత భారతంపై అవగాహ ర్యాలీ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల ప్రకారం శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ - ఎన్ఎస్ఎస్ బ్యూరో, తిరుపతి పోలీస్ ఆధ్వర్యంలో “మత్తు పదార్థ రహిత భారతం డ్రగ్స్ ఫ్రీ ఇండియా నషా ముక్త్ భారత్ అభియాన్” పై అవగాహన సహిత ర్యాలీని శనివారం ఉదయం 10:30 కు నిర్వహించనున్నట్లు ఎన్ఎస్ఎస్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ పాకనాటి హరికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వర్సిటీ ఉపకులపతి ఆచార్య అప్పారావు, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య మాదాల భూపతినాయుడు, కాలేజీ డెవలప్మెంట్ డీన్ ఆచార్య చెంద్రాయుడు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ వర్సిటీ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆచార్య దామోదర్ హాజరవుతారని చెప్పారు. ఎస్వియూ పరిపాలన భవనం నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు సాగుతుందని వివరించారు. ఇప్పటికే ఈ డ్రగ్స్ ఫ్రీ ఇండియా అవగాహన కొరకు వకృత్వ పోటీలనూ, క్విజ్ పోటీలను వర్సిటీ పరిధిలోని అన్ని ప్రభుత్వ ప్రవేట్ కళాశాలలో నిర్వహించామని వెల్లడించారు.

## తిరుచ్చి వాహనంపై ఊరేగిన వేణుగోపాలస్వామి

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో పవిత్రోత్సవాల్లో భాగంగా ఉదయం ఆలయంలో సుప్రభాత సేవతో మేల్కొల్పి శుద్ధి, తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం, మొదటి గంట మూలవర్లకు పాలు పెరుగు తేనె హరిద్రవం, పసుపు చందన కూలిన తిరుమంజనం సమర్పణ, ప్రత్యేక గంట, పవిత్ర మాల సమర్పణ, ఉత్సవాలు సమర్పణ, రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి తిరుచి వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శన్ భాగ్యం కల్పించారు. భక్తులు కర్పూర హారతులు ఇచ్చి మొక్కులు తీసుకున్నారు. ఊరేగింపు అనంతరం శుద్ధి రాత్రి ఏకాంత సేవ, యోగశాల వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతి ఆచార్ల బహుమానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు గోపాలచార్యులు, శబరి, రమేష్, దాశరధి, ఏఈఓ పార్థసారథి, సూపర్డెంట్ సోమశేఖర్, ఆలయ అధికారి సురేష్ కుమార్. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశీయ మొక్కల పచ్చదనంతో నియోజకవర్గం కళకళలాడాలి

**జనసేన ఇంచార్జి యుగంధర్ పొన్న**



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:**

వన మహోత్సవాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకొని, శుక్రవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా మొదలయ్యే కార్యక్రమంలో విధిగా పాల్గొనాలని నియోజకవర్గం జనసేన ఇంచార్జి యుగంధర్ పొన్న పిలుపునిచ్చారు. పచ్చదనంతో రాష్ట్రమంతా కళకళలాడాలని, అదే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని చెప్పారు. శుక్రవారం కార్వేటి నగరం వనంలో వనమహోత్సవ కార్యక్రమం అటవీశాఖ అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నియోజకవర్గం జనసేన ఇంచార్జి యుగంధర్ పొన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 29 శాతం మాత్రమే పచ్చదనం ఉంది. విరివిగా ప్రతి ఒక్కరూ మొక్కలను నాటడం ద్వారా, వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవడం ద్వారా రాష్ట్రంలో 50 శాతానికి పచ్చదనం పెరగాలని కూటమి ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. మొక్కల పెంపకం అనేది ఒక ప్రాంతానికి మాత్రమే పరిమితం అయ్యేది కాదు. ప్రతి ఒక్కరూ తమకు అనువైన ప్రదేశాల్లో మొక్కలను నాటి, వాటి పెరుగుదలకు తగిన బాధ్యత తీసుకోవాలని కోరారు. మొక్కల పెంపకంలో దేశీయ జాతులను ఎంపిక చేసుకోవాలని, స్థానిక వృక్ష జాతులకు చెందిన మొక్కలు నాటడం ద్వారా జీవ వైవిధ్యాన్ని, నేల ఆరోగ్యాన్ని సంపూర్ణంగా కాపాడవచ్చని, పర్యావరణ సమతుల్యత, మానవ ఆరోగ్యాన్ని కాపాడిన వాళ్లమవుతామని తెలియజేసారు. మన దేశ భౌగోళిక పరిస్థితులకు విరుద్ధంగా ఉండే, అన్య జాతుల మొక్కలు నాటడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని, వేగంగా పెరుగుతాయని, ఎవెన్యూ ప్లాంటేషన్ అని, నిర్వహణ ఖర్చులు తక్కువ అనే కోణంలో గత దశాబ్ద కాలంగా కోనో కార్పస్, ఏడు ఆకుల పాల, మడగాస్కర్ ఆల్మన్, ఆస్ట్రేలియా తుమ్మ వంటి అన్యజాతుల మొక్కలను నాటారు. వీటి వల్ల పర్యవరణానికి మేలు కంటే కూడా కీడు అధికంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారని తెలిపారు. అన్య జాతుల మొక్కలు- భూగర్భ జలసంపద మీద ప్రభావం చూపడంతోపాటు మనిషికి ఆరోగ్యపరంగానూ ఇబ్బందులు తెస్తాయని వివరించారు. అరబ్ దేశాలే కోనో కార్పస్ వద్దనుకున్నాయి. అరబ్ దేశాల్లో పచ్చదనం కోసం కోనోకార్పస్ జాతి మొక్కలను విరివిగా పెంచారు. అయితే తర్వాత వాటి దుష్ప్రభావం అర్థం చేసుకొని అరబ్ దేశాలే ఈ మొక్కను వద్దనుకొని నిషేధించాయని తెలిపారు. దేశంలోనూ తెలంగాణ, కర్ణాటక, గుజరాత్, అస్సాం ప్రభుత్వాలు సైతం కోనోకార్పస్ ను నిషేధించాయని పేర్కొన్నారు. కోనోకార్పస్ వల్ల జరిగే అనర్థాలు అధికంగా ఉన్నాయి. భూగర్భ జలసంపదను ఎక్కువగా వినియోగించుకోవడంతోపాటు చుట్టుపక్కల ఉన్నవారికి శ్వాస సంబంధ సమస్యలు వస్తాయి. కోనోకార్పస్ మొక్కను పశువులు తినవు. పక్షులు గూడుపెట్టుకోవు. చెట్లను ఆశ్రయించే క్రిమికీటకాలు రావు. పక్షులే దూరంగా ఉండే ఈ మొక్కలను మనం పెంచుకోవడం సరికాదని తెలియజేసారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ఈ మొక్కను నాటడం మానేయాలని పిలుపు నిచ్చారు. అందరికీ మేలు చేసే మొక్కలే మన నేస్తాలని తెలిపారు. కార్తీకమాసం వనసమారాధన వరకు జరిగే ఈ వన మహోత్సవం వేళ దేశీయ జాతుల మొక్కలను, అందరికీ మేలు చేసే మొక్కలను విరివిగా పెంచుదామని తెలియజేసారు. కానుగ, వేప, రావి, చింత, ఉసిరి, శ్రీగంధం, మర్రి, అశోక, రేలా, దిరిసెం మారేడు, నేరేడు, దేవకాంచన, తెల్లమద్ది, మామిడి, కదంబం, జమ్మి, సీత అశోక, వెలగ, సీతాఫల వంటి ఎన్నో మనకు ఉపయోగపడే మన జాతులు మొక్కలను పెంచుదామని తెలియజేసారు. పదిమందికి నీడనిస్తూ, వాటి ఉత్పత్తులను పంచే మొక్కలను నాటుకుందాం. 29శాతం ఉన్న పచ్చదనాన్ని 50 శాతం చేర్చేలా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, అందరం సమష్టిగా వన మహోత్సవంలో పాల్గొని నియోజకవర్గన్ని పచ్చదనంతో నింపుదామని ఈ సందర్భంగా తెలిపారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వెంకటసుబ్బయ్య, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కరణ్ సింగ్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రవి రావు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు గంగులయ్య, దొరసామి, వినోద్ కుమార్, అరుణా దేవి, రెహన, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చంగల్రాయ యాదవ్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు రవి యాదవ్, జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి సంధాని, జనసేన పార్టీ టౌన్ కమిటీ అధ్యక్షులు రాజేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, కార్వేటి నగరం మండల ప్రధాన కార్యదర్శి నరేష్, ఎస్ఆర్ పురం మండల అధ్యక్షులు చిరంజీవి, ఉపాధ్యక్షులు చార్లెస్, కార్యదర్శి సురేష్, కార్వేటి నగరం ఉపాధ్యక్షులు విజయ్, నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ చంద్రమౌళి, నియోజకవర్గ యువజన కార్యదర్శి అన్నామలై, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, కార్వేటి నగర్ మండల కార్యదర్శి గణేష్, కార్వేటి నగరం టౌన్ కమిటీ సూర్య నరసింహులు, మహేంద్ర, ప్రధాన కార్యదర్శి ఉదయ్, వెదురుకుప్పం మండల ఉపాధ్యక్షులు ముందుగా కొన్ని శెట్టి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ యతీశ్వర్ రెడ్డి, యువజన అధ్యక్షులు సతీష్, మండల ప్రధాన కార్యదర్శి బెనర్జీ , సీనియర్ నాయకులు శేఖర్, ఆరు మండలాల జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అడ్డగోలుగా చెట్లు నరికివేత

**- పట్టించుకోని వర్సిటీ ఉన్నతాధికారులు**

**- తీవ్ర స్థాయిలో మండిపడ్డ విద్యార్థులు, విద్యార్థి సంఘాలు**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:**

శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో గత వారం రోజులుగా 2023లో విసిగా ఉన్న ఆచార్య రాజారెడ్డి పేరు మీదుగా చెట్ల నరికివేతకు అనుమతి తీసుకొని వర్సిటీ క్యాంపస్ లో చెట్లను అడ్డుగోలుగా నరికి వేయడంతో విద్యార్థులు, విద్యార్థులు సంఘాలు భగ్గుమన్నాయి. విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వర్సిటీ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో శుక్రవారం వర్సిటీ విద్యార్థులు, విద్యార్థి సంఘాలు తీవ్రస్థాయిలో పరిపాలన భవనంలోని విసి, రిజిస్ట్రార్ చాంబర్లను ముట్టడించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నేత అక్బర్, ఏఐఎస్ఎఫ్ నేత చిన్నా లు మాట్లాడుతూ వర్సిటీ క్యాంపస్లో పచ్చగా ఉన్నటువంటి చెట్లను నరికి వేయడం పై వర్సిటీ అధికారులు స్పందించుకోవడం తీవ్ర బాధాకరమైన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన ఆర్డర్ ను నేటి ప్రభుత్వంలో ఉన్నతాధికారులు చూసుకోకుండా అనుమతులు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. వర్సిటీ ఇంజనీర్ గత ప్రభుత్వంలో అడ్డుగోలుగా నియమింపబడ్డారని, అర్హత లేకుండా వర్సిటీ ఇంజనీర్ గా కొనసాగించడం దారుణం అన్నారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జన్మభూమి, పచ్చదనం- పరిశుభ్రత వంటి కార్యక్రమాలు ప్రతి రెండవ, మూడవ శనివారం నిర్వహిస్తూనే మరొక వైపు క్యాంపస్ లో చెట్లను నరకడం విడ్డూరంగా ఉందన్నారు. వర్సిటీ క్యాంపస్లో పచ్చదనం పరిశుభ్రత, పర్యావరణాన్ని కాపాడవలసిన ఉన్నతాధికారులు చెట్లను నరికేందుకు అనుమతి ఇవ్వడం గత పాలకుల విచక్షణ రాహిత్యానికి అడ్డుగోలు పాలనకు నిదర్శనమన్నారు. ఒకవైపు వర్సిటీ ఉన్నతాధికారులు సేవ్ ఇండియా, సేవ్ ట్రీస్, పచ్చదనం పరిశుభ్రత వంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తూనే మరొకవైపు చెట్లను నరుకుతుంటే చూస్తూ మిన్న కుండిపోవడం దారుణం అన్నారు. వెంటనే వర్సిటీలో ఈ అక్రమం, దారుణాన్ని నివారించకపోతే రాష్ట్రస్థాయిలో అఖిలపక్ష విద్యార్థి సంఘాలతో కలుపుకొని తీవ్రస్థాయిలో ఉద్యమాన్ని నిర్వహించవలసి వస్తుందని హెచ్చరించారు. స్పందించిన రిజిస్ట్రార్ భూపతి నాయుడు మాట్లాడుతూ యూనివర్సిటీలో అక్రమంగా, అన్యాయంగా ఏ పని చేసిన యూనివర్సిటీ సహించలేదని, అలాంటిది చెట్లను అన్యాయంగా నరికి వేస్తే వాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని విద్యార్థుల సమక్షంలో హామీ ఇచ్చారు. మరోపక్క యూనివర్సిటీ పరిరక్షణ కోసం విద్యార్థి సంఘాలుగా ఎంతటి పోరాటాలకైనా సంసిద్ధంగా ఉంటామని రిజిస్ట్రార్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు, చంద్ర రంజిత్, యువ, వినోద్, నరేంద్ర, వీరేష్ లు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## ఈ పంట నమోదును పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారి



కార్వేటినగరం, మేజర్ న్యూస్: మండలంలో ఉన్న సిడి కండ్రిగ పంచాయతీలో వ్యవసాయ శాఖ అధికారులు ఈ పంట నమోదును వ్యవసాయ శాఖ అధికారిని హేమలత పరిశీలించారు. అనంతరం గాదంకి, అన్నూరు, ఈడిగ పల్లి, గోపి శెట్టిపల్లి పంచాయతీలో ఎరువుల దుకాణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా "వనం-మనం" కార్యక్రమం



తిరుపతి (అర్బన్), మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం చేపట్టిన వనం-మనం కార్యక్రమంలో భాగంగా స్థానిక తిరుచానూరు రోడ్డులోని నందమూరి తారక రామారావు నైపుణ్య అభివృద్ధి , మహిళా సాధికార కేంద్రం (మహిళా ప్రాంగణం) నందు జిల్లా మేనేజర్ డాక్టర్ ఫర్జానా ఆధ్వర్యంలో "వనం-మనం" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పూల మొక్కలు,పండ్ల మొక్కలు అలాగే వివిధ రకాల మొక్కలు సుమారు 60 వరకు నాటడం జరిగింది. కార్యక్రమంలో మహిళా ప్రాంగణం సిబ్బందితో పాటు శక్తి సదన్ సిబ్బంది పాల్గొన్నారు.

## యుపిఎస్ రద్దు చేయాలని ఉపాధ్యాయ సంఘాలు నిరసన

కార్వేటినగరం, మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన యుపిఎస్ యూనిఫైడ్ పింఛన్ విధానాన్ని రద్దు చేస్తూ, పాత పింఛన్ విధానాన్ని మాత్రమే అమలు చేయాలని కోరుతూ కార్వేటినగరం గాంధ్ర మిట్ట కూడలి వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఉపాధ్యాయుల అసంబద్ధ పనిని సర్దుబాటు రద్దు చేయాలని, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాబాసాహేబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలు వితరణ



చౌడేపల్లి, మేజర్ న్యూస్: మాలమహానాడు మండల నాయకులు భారత రత్న బాబాసాహేబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలను మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తాహశీల్దార్ కార్యాలయం,మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయం, వెలుగు, డ్వామా,పశుసంవర్ధక శాఖ, పోలీసు, యస్సి హాస్టల్, బి.సి హాస్టల్, మండల వనరుల కేంద్రం, వ్యవసాయ కార్యాలయం,ఇలా ప్రతి ప్రభుత్వకార్యాలయాల లో ఆయన పటాలను మాలమహానాడు నాయకులు అందించిడం జరిగింది.ఈ కార్యక్రమం లో మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, పుంగనూరు నియోజకవర్గం ఇంచార్జి కృపమణి, మాలమహానాడు మండల అధ్యక్షులు కొత్తపల్లి మణి, ఉపాధ్యక్షులు కూరపర్తి ఈశ్వర్, వై. రెడ్డిప్రసాద్, రాము, మండల యూత్ ప్రెసిడెంట్ ముకుంద, యూత్ వైస్ ప్రెసిడెంట్ ఎల్లకుంట్ల మణి, మాజీ సర్పంచ్ వేణుగోపాల్, జెనరల్ సెక్రటరీ ఎల్లకుంట్ల సురేష్, ప్రచార కార్యదర్శి రాజశేఖర్, గంగులప్ప, చరణ్ పాల్ నాయకులు పాలొగొన్నారు.

## వాతావరణ కాలుష్యం నివారణకు చెట్లు పెంచాలి : రవీంద్రబాబు

**గంగవరం, మేజర్ న్యూస్:** వాతావరణ కాలుష్యానికి ప్రధాన కారణం చెట్లు లేకపోవడమేనని అందుకుగాను ఈ కాలుష్యాన్ని నివారించడానికి చెట్లు నాటడమే ప్రధాన మార్గమని కళాశాల కరస్పాండెంట్ ఎం రవీంద్రబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టారని 100 నుండి 150 మొక్కలను రోడ్డుకు ఇరువైపులా నాటారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వాతావరణ కాలుష్యం నివారణకు మొక్కలను నాటి, వాటిని పెంచడమే మార్గమని కావున హరిత విప్లవానికి నాంది పలకాలని ఉద్బోధించారు. కానుగా, వేప,అల్లనేరేడు మొదలగు చెట్లను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ సునీల్, డైరెక్టర్ రాజేంద్ర రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డా. ఎం లక్ష్మీకాంత్ రెడ్డి, ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఇంచార్జ్ కిషోర్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.




## పర్యావరణ 'పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి' చేయాలి : ఎమ్మెల్యే

**సూళ్లూరు పేట, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరు పేట పట్టణ ప్రాంతంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజీ ఆవరణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు . అనంతరం ఒక మొక్కను నాటి నీరు పోసిన సూళ్లూరు ఎమ్మెల్యే డా విజయశ్రీ ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణ కు ప్రతి ఒక్కరు బాధ్యత అన్నారు. అంతే కాకుండా ఈ కాలేజిలో చదువుకునే ప్రతి ఒక్కరు మీ తల్లి తండ్రుల కష్టాన్ని గుర్తించి మంచి ఉద్యోగ



0 సంపాదించి ఇటు మీ కుటుంబా నికి మీ గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకు వచ్చి నప్పుడు మీ ఆర్థిక ఇబ్బందులను అధిక మించ వచ్చు నేటి బాలలే రేపటి పౌరులు అదే విధంగ విద్యార్థుల భవిషత్ ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉంది అన్నారు ప్రతి ఒక్కరు ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు సూళ్లూరు పేట తెలుగు దేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ఆకుతోట రమేష్, తెలుగు యువత నాయకులు మాదవ నాయుడు, ఎ 'జి ' కిషోర్ వాకిచర్ల రమేష్ పాల్గొన్నారు.

## మంగళం ట్రెండ్స్‌లో "వన మహోత్సవం" కార్యక్రమం

**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్(మంగళం (ట్రెండ్స్) నందు శుక్రవారం"వన మహోత్సవం" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు కేశవులు నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం మొక్కల పెంపకానికి ప్రత్యేకంగా వనమహోత్సవం అనే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒక్కొక్క మొక్కను నాటి పెంచి పోషించాలని తెలిపారు. నాటిన ఫోటోను అలాగే ఒక సంవత్సరం తర్వాత అదే ఎదిగిన మొక్క ను ఫోటో తీసి సైన్స్ ప్రాజెక్ట్ లో సమర్పించాలని తెలిపారు.సైన్స్ ఉపాధ్యాయుడు విజయసింహారెడ్డి 9 వ తరగతి విద్యార్థిని జోష్ణవికి జామ మొక్కను అందించారు. భవిష్యత్తు తరాల కోసం ప్రతి విద్యార్థి ఒక మొక్కను దత్తత తీసుకొని పెంచాలని ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విజయసింహారెడ్డి,శ్రీధర్, మునిరత్నం, వెంకటేశు,సైదుల్లా,



సుబ్రమణ్యం, రెడ్డి,మనోహర్, కిట్టన్న, కృష్ణమనాయుడు, చంద్రశేఖరయ్య, గోపినాథ్,వసుంధర, నీరజ,హిమబిందు,వరలక్ష్మి, విజయలక్ష్మి, వెంకటరమణ, వ్యాయామ ఉపాధ్యాయులు రామకృష్ణ, సాంబశివ తదితరులు పాల్గొన్నారు. తదనంతరం పాఠశాలలో మొక్కలు కార్యక్రమం చేపట్టడం జరిగింది.

## శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరీకి ఘనంగా పుష్పయాగం

**సూళ్లూరు పేట, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరు పేట పట్టణ ప్రాంతంలోని కాళంగి నది తీరాన వెలసి ఉన్న శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరికి చివరి శుక్రవారం సందర్భంగా ఘనంగా పుష్ప యాగం ఆలయ కార్య నిర్వాహకులు శ్రీనివాసులు ఆధ్వర్యం లో ఘనంగ నిర్వహించారు ఈ పుష్ప యాగానికి ముఖ్య అతిథులుగా సూళ్లూరు పేట ఎమ్మెల్యే డా ' నెల వల విజయశ్రీ పాల్గొన్నారు ఈమెకు ఆలయ సాంప్రదాయ పద్దతిలో స్వాగతం పలికారు. అనంతరం పూజా కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు ఉభయ కర్తలుగా నంబూరు మోహన్ కుటుంబ సభ్యులు చైన్నై వారు



వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మాజి చె చెంగాళమ్మ ట్రస్టు బోర్డు చైర్మెన్ దువ్వూరు బాల చంద్రారెడ్డి, సునీల్ రెడ్డి, ఆకుతోట రమేష్, వాకిచర్ల రమేష్, కళ త్తూరు రామ్మోహన రెడ్డి, మాదవ నాయుడు కిషోర్ సురేష్ నాయుడు సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్‌లో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి

**చౌడేపల్లి, మేజర్ న్యూస్):** మండలం లోని ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ బస్టాండ్‌లో మరుగు దొడ్లు లేకుండా ప్రజలు ఇబ్బంది పడుచున్నారు. పట్టణం లోసెంట్రల్ బస్టాండ్‌లో మరుగుదొడ్లు లేక ప్రజలు నానావస్థలు పడుచున్నారు.మగవారికేం ఎక్కడైనా కానిచ్చేస్తారు.అదే ఆడవారి పరిస్థితి ఎలా ఉందో ఎప్పుడైనా స్థానిక సర్పంచ్ గాని, వార్డుమెంబర్లు గాని ఆలోచించారా ? అంటూ భారతీయ జనతా పార్టీ మండలాధ్యక్షులు కడియాల మనోహర్ అన్నారు.ఈ రోజు చౌడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్ళి వస్తూ దారిలోగల ప్రభుత్వ ధనం తో,స్వచ్ఛభారత్ కార్యక్రమం లో ప్రజాధనం దుర్వినియోగం చేసి మరుగుదొడ్లు నిర్మించారు.ఐతే వాటిని వాడుకలోనికి ఎందుకు తేలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనునిత్యం చౌడేపల్లికి వేలసంఖ్యలో ప్రజలు వస్తుంటారు,వెళుంటారు.మగవారు ఐతే మూత్రశాలకు పోవాలంటే ఎక్కడైనా కానిచ్చేస్తారు. ఐతే ఆడవారి పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు.మేదరదొడ్డి కి వెళ్ళే దారిలో లక్షల్లో ప్రజాధనం



ఉపయోగించి మరుగుదొడ్లు నిర్మించి వాటిని ఉపయోగంలోకి తేకుండా నిర్లక్ష్యం వహిస్తున్నటువంటి అధికారులు వెంటనే వాటిని ఉపయోగంలోకి తేవాలని,మీకు వాటిని నడపడం చేతకాకపోతే ఏదైనా స్వచ్ఛంద సేవా సంస్థకు అప్పగించాలని మనోహర్ అన్నారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ యసిబ్బంది తపాల్గొన్నారు.

# ప్రకృతి పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**జీవ వైవిధ్య సమతుల్యతను పాటించాలి**

**అంతరిస్తున్న అటవీ సంపదను సంరక్షించడంలో అటవీశాఖ అధికారులతో పాటు ప్రజలు భాగస్వామ్యం కావాలి**

**చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రపంచానికి పొంచి ఉన్న ముప్పులలో కాలుష్యం ఒకటని, ఈ నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ప్రజలకు పిలుపునిచ్చారు. అంతే కాకుండా జీవ వైవిధ్య సమతుల్యతను పాటించాలని ఆయన సూచించారు. శుక్రవారం చిత్తూరునగర రిజర్వ్ ఫారెస్ట్‌లో ఘనంగా జరిగిన వన మహోత్సవ కార్యక్రమానికి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంతకు ముందు చిత్తూరు నగర రిజర్వ్ ఫారెస్ట్‌కు చేరుకున్న చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళకు చిత్తూరు అటవీ శాఖ అధికారులు ఘన స్వాగతం పలికారు. ముందుగా చిత్తూరు నగర రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో అధికారులతో కలిసి మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించారు. వన మహోత్సవ సమావేశంలో ఆయన మాట్లాడారు. మానవ మనుగడ అడవుల నుంచే ప్రారంభమైందని తెలిపారు. అటువంటి అడవులు రోజురోజుకు కుచించుక పోతున్నాయని, పచ్చదనం కను మరుగవుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా మనుషుల సంఖ్య పెరుగుతోందని, అడవుల సంఖ్య తగ్గుతోందని, ఫలితంగా పర్యావరణానికి ముప్పువాటిల్లుతోందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని, అంతరిస్తున్న అటవీ సంపదను సంరక్షించడంలో అటవీశాఖ అధికారులతో పాటు ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని ఆయన సూచించారు. ప్రపంచాన్ని భయపెడుతున్న కాలుష్య కోరల నుంచి ఆధునిక సమాజాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పిన చిత్తూరు ఎంపీ, ప్రకృతి పరిరక్షణ తమందరి బాధ్యతగా పరిగణించాలని ప్రసాద రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ ఆముద, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, చిత్తూరు తూర్పు అటవీ విభాగం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ థామస్, డిఆర్ఓ ఉష, విద్యార్థులు పాల్గొన్నారు.

# సామాజిక సేవే జీవిత పరమావధి

**నిరుపేద విద్యార్థులకు విద్యా దానం... డాక్టర్ భాస్కర్ నాయుడు**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** సామాజిక సేవే జీవిత పరమావధి అని డాక్టర్ భాస్కర్ నాయుడు పేర్కొన్నారు. చిత్తూరు నగరం స్థానిక రామ్‌నగర్ కాలనీలోని హర్వాడ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ భాస్కర్ నాయుడు ఉత్తమ సేవకు గాను గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. బెంగళూరుకు చెందిన భారత్ వర్చువల్ యూనివర్సిటీ ఆఫ్ పీస్ అండ్ ఎడ్యుకేషన్ గౌరవ డాక్టరేట్‌ను ఈనెల 18వ తేదీన హార్వర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ భాస్కర్ నాయుడుకు ప్రధానం చేసింది. శుక్రవారం చిత్తూరు హార్వర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ బెంగళూరు భారత్ యూనివర్సిటీలో జరిగిన స్నాతకోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కమాండర్ ఇన్ చీఫ్ ఆర్మీ కల్నల్ కౌశిక్ విశాల్, యూనివర్సిటీ చైర్మన్ డాక్టర్ ఎంఎం హమీద్, డీన్ టిఎన్ స్వామినాథన్ చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ ను అందుకున్నట్లు తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా నిరుపేదరికంలో ఉన్న విద్యార్థులకు తన పాఠశాలలో ఫీజులో రాయితీ, ఉచిత విద్యతో పాటు పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నానన్నారు. ఈ కోవలోనే మెడికల్ క్యాంపుల ద్వారా పేదలకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నానని చెప్పారు. అదేవిధంగా ఆర్థిక స్తోమత లేని పేద విద్యార్థులకు తమ పాఠశాలలో కాకుండా ఉన్నత చదువులకు సైతం ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఇలా తాను చేసిన సేవలను భారత్ వర్చువల్ యూనివర్సిటీ గుర్తించి తనకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయడం సంతోషంగా ఉందన్నారు. తన సామాజిక కార్యక్రమాల్ని మరింత విస్తృతంగా కొనసాగిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ నాయుడు కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఉపాధ్యాయులు అధికారుల అభినందించారు.






# వృక్షో రక్షిత రక్షతః నేటి మొక్కలే భవిష్యత్ తరాలకు రక్ష : ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్‌న్యూస్:** నేటి మొక్కలే భవిష్యత్ తరాలకు శ్రీరామ రక్ష అని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పాల్గొని మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక్కో మొక్క నాటి వాటి బాధ్యత తీసుకోవాలని కోరారు. చిన్నారులకు మొక్కలు పంపిణీ చేసి వారికి దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి సబ్ డివిజన్ డిఎఫ్ఓ జ్ఞాన ప్రకాష్ రావు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రమణయ్య, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కోటేశ్వర రావు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మురళి, ఎఫ్‌బిఓ రవి, అటవీ సిబ్బంది, కమిషనర్, పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, కొండూరు వెంకటేశ్వర్లు రాజు,బిల్లు చెంచురామయ్య, ఇశ్రాయేలు కుమార్, నరసింహులు, అబ్దుల్ రహీమ్, చంద్రమౌళిపాల్గొన్నారు.





# నూతన బస్సు సర్వీసు ప్రారంభం

**కుప్పం, మేజర్‌న్యూస్:** నూతన బస్సు సర్వీసులను టిడిపి కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ప్రారంభించారు. శుక్రవారం స్థానిక కుప్పం ఆర్టిసి డిపోలో కుప్పం–తిరుపతి రెండు నూతన బస్సుసర్వీసులను పూజా కార్యక్రమాన్ని నిర్వహించి ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, నియోజకవర్గ ఇన్చార్జ్ పిఎస్.మునిరత్నం రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్సీ స్వయంగా బస్సు నడిపారు. ప్రజల సౌకర్యార్థం నూతన బస్సు సర్వీసులను అందుబాటులోకి తీసుకొచ్చామని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నేతలు, కార్యకర్తలు, ఆర్టీసీ డిపో మేనేజర్‌లు పాల్గొన్నారు.



# మాడ వీధుల తనిఖీ

తిరుమల, మేజర్‌న్యూస్: తిరుమల శ్రీవారి ఆలయ నాలుగు మాడవీధులను టిటిడి ఈఓ శ్యామలరావు, అదనపు ఈఓ సిహెచ్ వెంకయ్య చౌదరి, సివిఎస్ఓ శ్రీధర్ మరియు జిల్లా ఎస్పీ సుబ్బరాయుడుతో కలిసి శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. అనంతరం బ్రహ్మోత్సవాల్లో విశేషమైన గరుడసేవకు ఏర్పాట్లను పరిశీలించారు. ఇందులో భాగంగా, జిల్లా పోలీసులతో పాటు టీటీడీ ఉన్నతాధికారులు వాహన మండపం నుండి తనిఖీలు ప్రారంభించి, వివిధ గ్యాలరీల్లోని ప్రవేశ నిష్క్రమణ మార్గాలను, గరుడ సేవలో గ్యాలరీలను రెండవసారి నింపడం, తదితర భద్రతా అంశాలు పరిశీలించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజున చక్రస్నానం, ఇతర సంబంధిత అంశాలపై స్వామి పుష్కరిణి లోపలికి, వెలుపలికి వచ్చే మార్గాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం మీడియా ప్రతినిధులతో ఈఓ మాట్లాడుతూ అక్టోబర్ 4 నుంచి 12వ తేదీ వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నాయన్నారు. టీటీడీ నిఘ, భద్రత విభాగము, పోలీసుల సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలియజేశారు. తిరుమలకు వచ్చే భక్తులను ఉచితంగా చేరవేసే ధర్మ రథాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిఈ నాగేశ్వరరావు, ఎస్ఈ 2 సత్యనారాయణ, డిప్యూటీ ఈవో హెల్త్ ఆశాజ్యోతి, హెల్త్ ఆఫీసర్ మధుసూధన్ ప్రసాద్, విజిఓలు సురేంద్ర, రామ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## శ్రీవారి సేవలో మారుతి నాగర్ సుబ్రమణ్యం మూవీ టీం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని మారుతి నాగర్ సుబ్రమణ్యం మూవీ టీం దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం విఐపి విరామ సమయంలో చిత్ర కథానాయకుడు అంకిత్ కొయ్య, కథానాయకి రమ్య పసుపులేటి, దర్శకుడు లక్ష్మణ్, నటి తబితాలు స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల చిత్ర బృందం మాట్లాడుతూ సినిమాను ప్రేక్షక దేవుళు ఆదరించారని అన్నారు. ఆదరాభిమానాలు చూపిన సినీ అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అందరూ సినిమాను థియేటర్‌లో చూపి ఆదరించాలని కోరుకున్నారు.



## శ్రీవారి సేవలో సుడిగాలి సుధీర్

**తిరుమల, మేజర్‌న్యూస్:** వెంకటేశ్వర స్వామి వారిని సుడిగాలి సుధీర్ దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారి పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు.



## శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ ఎంపీ నగేష్

**తిరుమల, మేజర్‌న్యూస్:** తెలంగాణ ఎంపీ నగేష్ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. శుక్ర వారం ఉదయం విఐపి విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి పాల్గొని మొక్కులు చెల్లించుకు న్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించి, అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు.



## వియ్యంపల్లిలో సీతారాములు చిత్రపటం ప్రతిష్ట

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం వియం పల్లి శ్రీ సీతారాముల చిత్రపటం ప్రతిష్ట కుంభాభిషేక మహోత్సవలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. అనంతరం స్వామివారి ప్రత్యేక దర్శనంలో పాల్గొన్నారు. అనంతరం శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పసల కుమారస్వామి, పసల రమణయ్య, కయ్యూరు ఈశ్వరయ్య, సుబ్బారావు, పసల సుమతి, పసల కృష్ణయ్య, రామచంద్రయ్య, వెంకటరమణ, పసలు సురేష్, వెంకటేష్, నాగరాజు, సీతారాం, వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా విద్యా వైజ్ఞానిక మహాసభను జయప్రదం చేయండి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** 1938 జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1వ తేదీన చిత్తూరు నగరం లోని స్థానిక కట్టమంచి నందుగల రఘురామన్ కళ్యాణ మండపం నందు విద్యా వైజ్ఞానిక మహాసభను జయప్రదం చేయాలని ఏ.పి.టి.ఎఫ్.1938 జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కిరణ్ కుమార్, చిట్టిబాబు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ , పూతలపట్టు నియోజకవర్గం శాసనసభ సభ్యులు డా కె.మురళీమోహన్, గంగాధర నెల్లూరు ఎవెమ్మెల్యేడా వి.ఎం.థామస్, విశిష్ట అతిథులుగా జిల్లా విద్యాశాఖాధికారి సి.దేవరాజులు , చిత్తూరు డివిజన్ ఉపవిద్యాశాఖాధికారి జి.చంద్రశేఖర్, చిత్తూరు ఎంఈఓ ఏ.సెల్వరాజ్, మోహన్ పద్మజ, జిల్లా కో–ఆర్డినేటర్ పాల్గొని ప్రసంగిస్తారని ఓ ప్రకటనలో తెలిపారు.

## ఏకీకృత పెన్షన్ స్కీంను రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన యుపిఎస్ (ఏకీకృత పెన్షన్ స్కీం) ను రద్దుచేసి దాని స్థానంలో పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.వి రమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక తాలూకా తహసిల్దార్ కేంద్రం దగ్గర యూటీఎఫ్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జీ.వీ రమణ మాట్లాడుతూ గతంలో ఉన్నటువంటి సిపిఎస్, జిపిఎస్, ఇప్పటి యూపీఎస్ ఏ విధానం అయినా ఉద్యోగులకు తీవ్ర నష్టాన్ని కలిగించి కార్పోరేట్లకు లాభాన్ని చేకూర్చేదిగా ఉందన్నారు. అంకెల గారడీ చేసే పెన్షన్ స్కీంలను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. నిరసన కార్యక్రమం అనంతరం తాసిల్దార్‌కి మెమోరాండంను అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ప్రకాష్, జిల్లా నాయకులు బాబు, కృష్ణమూర్తి, ప్రసన్నకుమార్, ప్రజాసంఘాల నాయకులు గిరిధర్ గుప్తా, భువనేశ్వరి, ఎల్ఐసి యూనియన్ నాయకులు మునిరాజా, పలమనేరు యుటిఎఫ్ డివిజన్ నాయకులు వేమచంద్రారెడ్డి, శ్రీధర్, భాస్కరయ్య సుబ్రహ్మణ్యం, ఆరిఫ్, మోహన్, అమీర్ వల్లి, గురునాథం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజానాట్య మండలి జిల్లా కళా ఉత్సవాలుకు తరలిరండి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి తిరుపతి జిల్లా సమితి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1వ తారీఖున శ్రీకాళహస్తి పట్టణంలో జరిగే ప్రజా చైతన్య జానపద కళా ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం అంబేద్కర్ భవన్‌లో ముఖ్యుల సమావేశం నిర్వహించి కార్యక్రమ కరపత్రాలను విడుదల చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ గ్రామీణ జానపద కళాకారుల జీవితాలు రోజురోజుకీ దుర్భరమవుతున్నాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ కళాకారులను ఆదుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందుతున్నారని ఆవేదన చెందారు. గ్రామీణ కళలైన కోలాటం చెక్కభజన బృందావన భజన పండరి భజనలాంటి భక్తిరస కార్యక్రమాలు పల్లెల్లో జరుగుతుంటాయని ఈ కళాకారుల జీవితాలు చాలా అద్వాన పరిస్థితిలో ఉన్నాయని అన్నారు. అందుకోసమే కళాకారులందరికి ప్రభుత్వ నుండి కళాకారుల గుర్తింపు కార్డులు పెన్షన్లు ఇంటి స్థలాలు ఇళ్ల నిర్మాణానికి అవసరమైనన్ని లోన్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1వతేదీ శ్రీకాళహస్తి పట్టణం అంబేద్కర్ భవన్లో జరిగే కార్యక్రమానికి విశాలాంధ్ర జనరల్ మేనేజర్ పి హరినాధరెడ్డి, తెలుగు సినీ డైరెక్టర్



సోము సుందరం, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ రామా నాయుడు, బీమాస్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్, మాజీ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మురళి తదితరులు పాల్గొంటున్నారని ఈ కళా ఉత్సవాలు జయప్రదం చేయడానికి ప్రతి గ్రామం నుంచి కళాకారులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు జనమాల గురవయ్య, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నియోజకవర్గం కార్యదర్శి పి గురవయ్య, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కత్తి రవి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మించిన శివకుమార్, గోపి, ఏఐఎస్ఎఫ్ ఏరియా కార్యదర్శి ముని చందు, రుద్రపాక శ్రీనివాసులు, నరసయ్య, పవన్ పాల్గొన్నారు.

## ఫియోనా రిఫైన్డ్ అయిల్‌ను మార్కెట్‌లో విడుదల చేసిన లావణ్య త్రిపాఠి

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** 2004 ఎడిబుల్ ఆయిల్స్ మార్కెట్లో అగ్రగామిగా ఉన్న బంగే ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (బంగే ఇండియా), ఫియోనా రిఫైన్డ్ సన్ వర్ ఆయిల్ బ్రాండ్, ఫీయోనాను సినీ నటీ లావణ్యా త్రిఫాఠి విజయవాడలో ప్రారంభించారు. రిఫైన్డ్ స్కివర్ అయిల్లో పౌష్టికాహారానికి కీలకమైనవవిటమిన్ ఎడిఇలు ఉన్నాయి. అయినప్పటికీ, పాత ప్రక్రియలో ఈ విటమిన్లు గణనీయమైన మొత్తంలో నాశనమువుతాయని, సరైన మొత్తంలో ఆహారాన్ని చేరుకోలేనిని చాలామందికి తెలియదు. దీనిని గుర్తించిన బంగే ఇండియా, కొత్త ఓప్రటియో పార్ములాతో సియోనాను వంటచేయడానికి ఒక అత్యుత్తమ ఎంపికగా ప్రారంభించింది. మార్కెట్లో అందుబాటులో ఉన్న ఇతర సన్ ఫ్లవర్ ఆయిల్స్‌లో వంటచేయడం ద్వారా ఆహారంలోకి చేరుకునే విటమిన్లలో పోలిస్తే, ఫీయోనా యొక్క ప్రత్యేకమైన కాన్సెప్ట్ ద్వారా విటమిన్లు 50% ఆధికారికంగా మీ ఆహారానికి చేరుతాయి. ఈ సంవత్సరం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు మార్కెట్లలో పోషకమైన వంట నూనెను ప్రారంభించడంతో బ్రాండ్ తన పరిధిని మరింత విస్తరించింది. ఈ లాంచ్ గురించి మాట్లాడుతూ, ప్రఖ్యాత తెలుగు నటి లావణ్య త్రిపాఠీ ఇలా అన్నారు. "ఫియోనా రిఫైన్డ్ సన్ఫ్లవర్ ఆయిల్ లాంటిలో భాగమైనందుడు నాడు చాలా ఆనందంగా ఉంది. నాకు, వంట అనేది నా కుటుంబానికి ఆరోగ్యకరమైన, రుచికరమైన ఆహారం అందించడం.ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి ఇంట్లో పియోనా ప్రధాన ఎంపికగా మారుతుందని నేను విశ్వసిస్తున్నన్నారు.

## ప్లాస్టిక్ కవర్లు వాడితే చర్యలు: కమిషనర్

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం పట్టణంలోని పలు హోటళ్లను, చికెన్ షాపులను మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసరావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన హోటళ్లలో ప్లాస్టిక్ కవర్లు వాడకూడదని సూచించారు. ఎవరైనా ప్లాస్టిక్ కవర్లు వాడితే జరిమానా విధించి, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు ఫ్రెష్ చికెన్ అందించాలని యజమానులకు సూచించారు.



## నాక్ కమిటీ నిధుల ఖర్చుపై శ్వేత పత్రం విడుదల చేయాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**



శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయన్ని 2023 డిసెంబర్‌లో నాక్ కమిటీ సందర్శించి, కమిటీ డైరెక్టర్ ద్వారా పలు విభాగాల అభివృద్ధికి నిధులను ఖర్చు చేశారని, వాటిపై పూర్తిస్థాయిలో శ్వేత పత్రం విడుదల చేయాలని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా పార్లమెంట్ కార్యదర్శి మైలారీ అశోక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రెండవ స్థానంలో ఉన్న శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి నాక్ కమిటీ ఏ ప్లస్ నుంచి ఏ గ్రేడ్ కు తగ్గించి ఇచ్చారన్నారు. అయితే దానిపై పలు విద్యార్థి సంఘాలు టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టామన్నారు. అయితే అప్పటి ఉపకులపతి ఆచార్య రాజారెడ్డి నిరంకుశ ధోరణి పరిపాలనలో విద్యార్థి సంఘాల నిరసనను అణిచివేశారని మండిపడ్డారు. నాక్ కమిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ మొత్తం వివిధ కళాశాలలకు ఎంత నిధులను కేటాయించారు, కమిటీ ఆధ్వర్యంలోని ఎంతమంది అధికారులను నియమించుకున్నారు, వాటికి ఐన ఖర్చు, ప్రత్యేకంగా ఆహారం కోసం ఏర్పాటు చేసిన ఖర్చు, ఏ హోటల్ కి టెండర్ వేసి అప్పగించారు. వంటి వివరాలతో పూర్తిస్థాయిలో శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. నాక్ కమిటీలో ఎంతమంది వర్సిటీ అధికారులను, బయట వ్యక్తులను ఎంతమంది నియమించుకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ అభివృద్ధికి ఏ ఏ పనులు చేశారో ఎన్ని విభాగాలలో ఖర్చు చేశారో చెప్పాలన్నారు. రూసా నిధులను పూర్తిస్థాయిలో నాక్ కమిటీ అభివృద్ధి పనులకు ఖర్చు చేయడం దారుణం అన్నారు. వర్సిటీలో రాజారెడ్డి అడ్డగోల పాలనకు ఇది తార్కాణమని మండిపడ్డారు. అప్పటి నాక్ డైరెక్టర్ అవినీతి, అక్రమాలపై కూడా పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాలని, ఆయన సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ గా ఉన్న కాలంలో సైన్స్ కళాశాలలో కూడా అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. నాక్ కమిటీ ఇచ్చిన గ్రేడ్ ప్రకారం వర్సిటీ బోధనా రంగంలోనూ, పరిశోధన రంగంలోనూ అట్టడుగు స్థాయికి పడిపోయిందని వాపోయారు. గత వైసిపి పాలనలో విశ్వవిద్యాలయాన్ని పరిపాలన పూర్తిస్థాయిలో అకడమిక్ పరంగా బాగా వెనుకబడిపోయిందని ఆక్రోసించారు. వెంటనే నాక్ కమిటీ డైరెక్టర్ పై కమిటీ వేసి అందులో అవినీతి, అక్రమాలను బయటికి తీసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రస్థాయిలో ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

# దుమ్ముతో భరించలేకపోతున్నాం కాపాడండి

## ఎమ్మెల్యేకు చిలమాను చేను గురుకుల పాఠశాల విద్యార్థులు మొర

**ఓజిలి, మేజర్‌న్యూస్:** చిలమాను చేను గురుకుల పాఠశాలలో విద్యార్థులు శుక్రవారం సులూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీకి దుమ్ము భరించలేకపోతున్నామని దుమ్ము ధూళి నుంచి కాపాడాలని మొరపెట్టుకున్నారు. చిలమాను చేను గురుకుల పాఠశాల విద్యార్థులు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తెలియజేస్తూ పాఠశాల సమీపంలో ఉన్న క్వారీల నుండి దుమ్ము, ధూళి విపరీతంగా వస్తోందని, దీంతో ఇబ్బందులుపడు తున్నా మని, దీని నుంచి కాపాడాలని ఎమ్మెల్యేకు తెలియజేశారు. క్వారీల నుండి నిత్యం ట్రిప్పర్లతో క్వారీల నుండి కంకర ,గ్రావెల్, దుమ్ము తీసుకెళ్తున్నారని దీనివల్ల తినే భోజనం కూడా తుమ్ముతూ నిండిపోతుందని గదుల్లో కూడా దుమ్ము చేరి నిలవలేక పోతున్నామని విద్యార్థులు ఎమ్మెల్యే మొరపెట్టుకున్నారు. ఎమ్మెల్యే స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు తెలియజేశారు.



# శ్రీనివాస కళ్యాణ మహోత్సవానికి తరలిరాండి

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని భీమ్‌గానిపల్లి సర్కిల్లో ఉన్న ఆర్వీవై ప్రాంగణంలో భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు బోడేరామచంద్ర యాదవ్ శుక్రవారం రోజు సాయంత్రం మీడియా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ లోకకళ్యాణం కోసం శ్రావణ మాసంలో భాగంగా నాలుగవ శనివారం రోజున ఇదే ప్రాంగణంలో శ్రీనివాస కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా నుండి యావత్ మంది భక్తులు తరలివచ్చి ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని కోరుతున్నాం అన్నారు వచ్చే భక్తులందరికీ అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ఐదు నుండి ఆరు వరకు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని భక్తాదులందరూ తరలివచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు పొంది స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరినాథ్ రెడ్డి సాంబమూర్తి పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించండి

**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు సమస్యలు వెంటనే పరిష్కరిం చాలని ఏ.ఐ.టి.యు.సి నియోజక వర్గ అధ్యక్షులు ఎంబేటి చంద్రయ్య విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఉదయం నియోజక వర్గ కార్య దర్శి నారాయణతో కలసి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపర్నిడెంట్ డాక్టర్ షరీనాకి ఏఐటియుసి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఏఐటియు.సి నియోజక వర్గ అధ్యక్షులు ఎంబేటి చంద్రయ్య, మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేసే పారిశుద్ధ్య కార్మికులకు గత నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వలేదు అన్నారు. పి.ఎఫ్ ఖాతాలోని డబ్బులను ఇవ్వడం లేదని వెంటనే చెల్లించాలన్నారు. కార్మికులకు పని భద్రత కల్పించాలిని కాంట్రాక్ట్ మారినా ఇప్పుడు పని చేస్తున్న కార్మికులను కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ ,గూడూరు నియోజకవర్గ కార్య వర్గ సభ్యులు శశి,గూడూరు పట్టణకార్యదర్శి కాలేషా, చిల్లకూరు మండలకార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.



# గీతా మందిరంలో రమణీయంగా శ్రీ రుక్మిణి కళ్యాణం

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పుత్తూరు పట్టణంలోని కార్వేటినగరం రోడ్డు నందు వెలసిన శ్రీ కామాక్షి సమేత సదాశివేశ్వర ఆలయ ప్రాంగణంలో వెలసి ఉన్న గీతా మందిరం లో శ్రీకృష్ణ జయంతి వేడుకలు సందర్భంగా శ్రావణ శుక్రవారం రమణీయంగా శ్రీ రుక్మిణి కళ్యాణం నిర్వహించారు. శ్రీకృష్ణ భగవానుడిని ప్రత్యేకపుష్పాలతో అలంకరణ చేశారు. శ్రీ రుక్మిణి కళ్యాణం డాక్టర్ శ్రీధర్ రాజు, సుభాషిని దంపతులుచే నిర్వహిం చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని వీక్షించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు ప్రసాదాలు పంచిపెట్టారు.



# కొనతనేరి గాంధీ యానాది కాలనీలో సివిల్ రైట్ డే

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని కొడతనేరి పంచాయతీ గాంధీ సెంటర్‌లో సివిల్ రైట్స్ డే సందర్భంగా తొట్టంబేడు తహసిల్దార్ మధుసూదన్ రావు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. గాంధీ సెంటర్లో తెలుసుకొని వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొనత నేరీ సర్పంచ్ బాలాజీ నాయుడు. రెవెన్యూ అధికారులు. సచివాలయం సిబ్బంది. మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.



# పద్మావతి డిగ్రీ కాలేజ్‌లో సోషల్ వర్క్ సబ్జెక్ట్‌కి లెక్చరర్‌ని నియమించండి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి డిగ్రీ కళాశాలలో సోషల్ వర్క్ సబ్జెక్ట్‌కు ఉపాధ్యాయులను ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం బిఏ సోషల్ వర్క్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ టీ నారాయణమ్మకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బండి చలపతి, బీసీ విద్యార్థి నాయకులు తిరుమలేష్ మాట్లాడుతూ గత కొద్ది నెలలుగా బీఏ సోషల్ వర్క్ విద్యార్థులకి ఒక సబ్జెక్ట్ ని చెప్పడానికి కోకిలకి బాధ్యత ఇచ్చారు, కానీ ఆమె క్లాస్ లకి వెళ్లకుండా, పాఠాలు చేపలేదని విద్యార్థులు కళాశాల ఉన్నత స్థాయి అధికారులకి అనేక సార్లు వినిపించిన పరిస్కారం చేస్తామంటున్నారు, కానీ ఇంత వరకు ఆమెపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా, ఆమె స్థానంలో మరొకరిని నియమించకుండా విద్యార్థులకి అన్యాయం జరుగుతోందన్నారు. ఆ లెక్చరర్ ని విద్యార్థులు వెళ్లి మేడం మీరు క్లాస్ కి వచ్చి సిలబస్ పూర్తి చేయండి అని అడిగితే వస్తా వెళ్ళండి, అయినా మీకు చదువు ఏందుకు, మీకు చెప్పినా, గోడకు చెప్పినా ఒకటే అని విద్యార్థులని అసభ్యకరంగా మాట్లాడుతూ దాదాపుగా మూడు నెలలు అవుతున్న కనీసం పది శాతం కూడా సోషల్ వర్క్ సబ్జెక్టు సిలబస్ పూర్తి చేయలేదంటే ఆమె ఏవిధంగా పని చేస్తుందో తెలుస్తోందన్నారు. విద్యార్థులు అనేక సార్లు డిపార్ట్మెంట్ హెడ్ దృష్టికి తీసుకెళ్లిన, ఆమె కూడా ఆ అధ్యాపకులకు మద్దతుగా నిలిచి విద్యార్థుల జీవితాలు నాశనం చేస్తున్నారన్నారు. సెప్టెంబర్ 3వ తేదీ లోపు సమస్యను పరిస్కారం చేసి విద్యార్థుల భవిషతన్ని దృష్టిలో ఉంచుకొని అదనంగా మరోక లెక్చరర్ ని సోషల్ వర్క్ సబ్జెక్టు ఏర్పాటు చేయాలని కోరారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కళాశాల ముందు ధర్నా నిర్వహిస్తామని తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు నవీన్, ప్రవీణ్, వినయ్, విద్యార్థినిలు పాల్గొన్నారు.



# నాయి బ్రాహ్మణులకు అండగా కూటమి ప్రభుత్వం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** నాయి బ్రాహ్మణులకు అండగా కూటమి ప్రభుత్వం ఉందని తిరుపతి పార్లమెంట్ నాయి బ్రాహ్మణ సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్ అన్నారు. నాయి బ్రాహ్మణుల కనీస వేతనం రూ.25 వేలు పెంచినందుకు ప్రభుత్వానికి టిడిపి తిరుపతి పార్లమెంట్ నాయి బ్రాహ్మణ సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్,పార్టీ యువ నాయకుడు దేవరాజులు పాండీదుర్ కృష్ణమూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకునే వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక్కరే అన్నారు. దేవాలయాలలో పనిచేసే నాయి బ్రాహ్మణులకు 25 వేలు కనీస వేతనంగా ప్రకటించడం దేవాలయాల పాలక మండలాలలో నాయి బ్రాహ్మణులకు స్థానం కల్పించినందుకు కృతజ్ఞత తెలియజేశారు. బీసీ డిక్లరేషన్ ను బీసీలకు రక్షణ చట్టంను త్వరగా అమలుపరిచే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. క్షవ్రశాలలో 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్, స్థానిక ఎన్నికలలో నాయి బ్రాహ్మణులకు పోటీపడే శక్తి లేనందున వారికి నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యం ఇవ్వాలని, బీసీలకు 50 సంవత్సరాలకే పింఛన్ సౌకర్యం కల్పిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు.



# చిన్నరాజు కుప్పంలో సివిల్ రైట్స్ ప్రోగ్రాం



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పుత్తూరు మునిసిపాలిటీ పరిధిలోని చిన్నారాజు కుప్పం యానాది కాలనీలో తహశీల్దారు వెంకటేశ్వర్లు అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. ఈ గ్రామ సభలో గ్రామస్తులుకు తహశీల్దారు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కుల వివక్షతపై ఏమైన సమస్యలు ఉంటే పరిష్కారం చేస్తారని తెలిపారు. ప్రభుత్వం ఎస్ సి, ఎస్ టీలు మంచి అవకాశాలును కల్పిస్తునందున పిల్లలను బాగుగా చదివించాలని కోరారు. ఎటువంటి చెడు అలవాట్లకు బానిసలు కాకూడదని, భవిష్యత్‌లో మంచి ఉద్యోగాలు పొంది మంచిగా జీవించాలని, జీవితంలో స్థిరపడాలని కోరారు. కాగా చిన్నారాజు కుప్పం యానాది కాలనీ వాసులకు దారి సమస్య ఉందని గ్రామస్తులు తెలిపడంతో దారి సమస్యను కూడా పరిష్కారము చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమములో ఇంచార్జీ ఎంఆర్ఐ జి. గురుస్వామి, వి ఆర్ ఒ అరుణ, సాంఘిక సంక్షేమ శాఖ గర్ల్స్ హాస్టల్ వార్డెన్ హేమలత, పోలీస్ శాఖ ,మాజీ కౌన్సిలర్ టి డి పి నాయకులు ప్రసాద్ నాయుడు, గ్రామస్తులు హాజరైయ్యారు.

# మారుతీనగర్ సుబ్రమణ్యం ఆదరించి ఆశీర్వదించండి

## హీరో, హీరోయిన్ అంకిత్, రమ్య

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రావు రమేష్ ప్రధాన పాత్రలో తిరుపతికి చెందిన యువకులు లక్ష్మణ్ కార్య దర్శకత్వంలో ఉపయునది శ్రీహరి నిర్మాతగా రూపొందించిన మారుతీనగర్ సుబ్రమణ్యం చిత్రం యూనిట్ శుక్రవారం తిరుపతిలో సందడి చేశారు. చిత్రం విడుదల సందర్భంగా తిరుమల శ్రీవారి దర్శనార్థం తిరుపతికి విచ్చేసిన చిత్రం యూనిట్ తొలిగా శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం మారుతీనగర్ సుబ్రమణ్యం చిత్రం ప్రదర్శిస్తున్న కృష్ణతేజ థియేటర్‌కు చేరుకున్నారు. వీరికి థియేటర్ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అనంతరం థియేటర్లో ప్రేక్షకులతో కలిసి చిత్రాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా చిత్రం యూనిట్ థియేటర్ వేదికపై ప్రేక్షకుల మధ్య సందడి చేశారు. ప్రేక్షకులతో హాయ్ తిరుపతి అంటూ ముచ్చటించారు. చిత్రం హీరో అకింత్, హీరోయిన్ పసుపులేటి రమ్య మాట్లాడుతూ తిరుపతి యువకులైన ఉదయగిరి శ్రీహరి, లక్ష్మణ్ కార్య ఎంతో అంకిత దీక్షతో అద్భుతంగా ఈ చిత్రం నిర్మించారని తెలిపారు. ఈ చిత్రం మొదటి నుంచి చివరి వరకు కుటుంబ సమేతంగా చూస్తూ ఆనందభరితులయ్యేలా సన్నివేశాలు ఉంటాయన్నారు. మంచి ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ రూపొందించిన ఈ చిత్రాన్ని ఆదరిస్తున్న ప్రేక్షకులు అభినందనీయులన్నారు. ప్రేక్షకాభిమానులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతులు తెలియజేశారు. ప్రతి ఒక్కరిని ఆకట్టుకునేలా చక్కటి కథాంశంతో చిత్రీకరించిన ఈ చిత్రాన్ని అందరూ చూసి ఆశీర్వదించాలని కోలారు. చిత్రం విడుదల సందర్భంగా సినిమా టికెట్ వాట్సాప్ చేసిన వారిలో ఒక్కరిని ఎంపిక చేసి వారికి చిత్రం యూనిట్ నగదు ఫోన్పే చేసిప్రేక్షకులను ఆనందభరితుల్ని చేశారు. అనంతరం నటీ నటులతో సెల్ఫీలు దిగేందుకు అభిమానులు సందడి చేస్తూ ఎగబడ్డారు. ముందుగా కార్పొరేటర్ పొన్నాల చంద్ర ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు సుకుమార్ సతీమణి తబిత సుకుమార్, చిత్రం దర్శకుడు లక్ష్మణ్ కార్య, నిర్మాత ఉదయగిరి శ్రీహరి పాల్గొన్నారు.



## ఎంవిఆర్ డిగ్రీ కళాశాలలో వనమహోత్సవం

**పలమనేరు, మేజర్ న్యూస్:** పట్టణ సమీపంలోని సాయి నగర్ వద్ద ఉన్న ఎం.వి.ఆర్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం వన మహోత్సవ కార్యక్రమంఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిత్తూరు డిఎఫ్ఓ చైతన్య కుమార్ రెడ్డి ఐఎఫ్ఎస్ పలమనేరు ఎఫ్ఆర్ఓ శివన్న, మరియు కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థుల చేత వన మహోత్సవ ప్రతిజ్ఞ చేపించి కళాశాల ప్రాంగణంలో ప్రతి విద్యార్థికి మొక్కలు పంపిణీ చేసి వీటి సంరక్షణ బాధ్యతలనుచేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమానికిఫారెస్ట్ అధికారులు సబ్ డిఎఫ్ఓ వేణుగోపాల్,ఎఫ్ఆర్ఓ శివన్న, పలమనేరు కళాశాల కరస్పాండెంట్ ఎంవిఆర్, ప్రిన్సిపాల్ లక్ష్మీసుధా, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ అమర్నాథ్,అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## విద్యార్థులకు జీవన నైపుణ్యాలు ఎంతో అవసరం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విద్యార్థి దశలో విద్యార్థులు సరైన జీవన నైపుణ్యాలను, భాషణా నైపుణ్యాలను ఎంతో అవసరమని లీగల్ స్ట్రాటజీ గవర్నెన్స్ జనరల్ కౌన్సిల్ కన్సల్టెంట్ రాచమల్ల రాజేష్ అన్నారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని భాగంలో ఆర్థికశాస్త్ర విభాగం సెమినార్ హాల్లో ఆర్థిక శాస్త్రం విభాగం విద్యార్థులు ఆర్థిక శాస్త్ర విభాగం, పొలిటికల్ సైన్స్ విభాగం విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్, నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా చదువులలో రాణించడమే కాకుండా ఉన్నత ఉద్యోగాలలో ఉన్నతంగా రాణించేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. కుటుంబంలో, స్నేహితులతో సరదాగా ఇంగ్లీషులో మాట్లాడుతూ ఉండడం ద్వారా ఆంగ్ల నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చు అని సూచించారు. ఎస్వియు ఆర్ట్స్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్, డీన్ ఆచార్య బివి.మురళీధర్ మాట్లాడుతూ విద్యార్థులు సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ పై పట్టు సాధించడం ద్వారా అన్ని విభాగాలలో సంపూర్ణమైన విజయం సాధించేందుకు ఉన్నతమైన అవకాశాలు కలిగి ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అర్థశాస్త్రం, పొలిటికల్ సైన్స్ విభాగం అధ్యాపకులు, అకడమిక్ కన్సల్టెంట్లు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ ఉద్యోగులకు ఓటీ, నైట్ అలవెన్స్‌లు ఇవ్వాలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఆర్టీసీ ఉద్యోగులకు ఓటి, నైట్ అవుట్ అలవెన్సులు ఇవ్వాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. కొత్త ట్రెజరీ పాలసీ ప్రకారం ఆర్టీసీ ఉద్యోగుల అలవెన్సులు ఎత్తివేయడాన్ని నిరసిస్తూ స్థానిక ఆర్టీసీ డిపో గ్యారేజ్ ఎదుట ఎన్ఎంయు నాయకులు శుక్రవారం గేట్ ధర్నా నిర్వహించారు. నైట్‌హాల్ట్‌తో అదనపు పని గంటలు చేసే ఆర్టీసీ ఉద్యోగులకు గతంలో అలవెన్సులు ఎఎన్ఎంయూ జిల్లా అధ్యక్షుడు గుణశేఖర్ అన్నారు. అయితే ట్రెజరీ అధికారుల ఉదాసీన వైఖరి కారణంగా ఆ రెండింటిని కలిపేసి ఉద్యోగుల పొట్ట కొట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. అదేవిధంగా లీవ్ ఎన్‌క్యాష్మెంట్, ఎఎస్ ఇంక్రిమెంట్లు కూడా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళనలు తీవ్రతరం చేస్తామన్నారు. జిల్లా అసిస్టెంట్ సెక్రటరీ కుమార్, డిపో కార్యదర్శి జీ.శివ కుమార్, డిపో సంయుక్త కార్యదర్సులు సీకే.రెడ్డి, పీఎస్. ఖాన్ గ్యారేజ్ కార్యదర్శి పీసీ కృష్ణ పాల్గొన్నారు.



## మట్టి గణపతిలను తయారు చేయండి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రానున్న వినాయక చవితి వేడుకలకు పర్యావరణ పరిరక్షణకు బంకమటితో తయారుచేసిన విగ్రహాలను తయారు చేయాలని శ్రీవరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ నాయకులు కోరారు. శుక్రవారం గణేష్ విగ్రహాలను తయారు చేసే బొమ్మల కోటర్స్‌లో శ్రీవరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ సందర్శించి పలు సూచనలు చేశారు. కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్ మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌ను వినియోగించకుండా ప్రతి ఒక్కరూ బంకమట్టితో మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి పర్యావరణాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వినాయక నిమజ్జన కమిటీ సభ్యులు గుండాల గోపీనాథ్, కరాటే శ్రీనివాస్, హేమ కిరణ్, టి సుబ్రహ్మణ్యం రెడ్డి, కొండే చెంగారెడ్డి రెడ్డి, బాబు, చెన్నం నవీన్ బొమ్మల తయారీదారుడు చిట్టి పాల్గొన్నారు.



## సీఐ శ్రీనివాస్‌ను కలిసిన టీడీపీ నాయకులు

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** బంగారుపాళ్యం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నందు నూతన సీఐ శ్రీనివాస్‌ను మండల టిడిపి నాయకులు, సింగిల్‌విండో మాజీచైర్మన్ హేమ చంద్ర నాయుడు, తగ్గువారిపల్లి ఉపసర్పంచ్ లోకనాథ నాయుడులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసిసన్మానించారు. నాయకులు మాట్లాడుతూ బంగారుపాళ్యం మండల పరిధిలో శాంతిభద్రతలు, ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని కోరారు.



# నిత్య పెళ్లికూతురు నాగమణిని శిక్షించండి!

**ఆమె నుండి నగదు బంగారు ఇప్పించండి**
**ఓ భార్యా బాధితుడి వేడుకలు**

**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:** నిత్య పెళ్లికూతురులా మారి ఐదు పెళ్లిళ్లు చేసుకుని వారిని వదిలి ఆరో పెళ్లి తనను చేసుకుని కొంతకాలానికి తన డబ్బు బంగారు కాజేసిన మాయ లేడి నాగమణిని కఠినంగా శిక్షించాలని తిరుపతి రూరల్ ప్రాంతం పులికుంటకు చెందిన తేజ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రెస్క్లబ్లో హ్యూమన్ రైట్స్ జిల్లా ఇన్చార్జి హీనతో కలిసి ఆయన మాట్లాడుతూ..కడప జిల్లా చిట్వేలుకు చెందిన నాగమణి గతంలో ఐదు పెళ్లిళ్లు చేసుకుందని అన్నారు. మనవడు మనవరాలు కలిగి తాను అనాధనని అబద్ధం చెప్పి తనను నమ్మించి ఆరో పెళ్లి చేసుకుని, మూడు లక్షల నగదు 40 గ్రాముల బంగారాన్ని తస్కరించి పరారైందని వాపోయారు. తరువాత అనంతపురం జిల్లా తాడిపత్రి పెరుమాళ్ళపల్లి గ్రామానికి చెందిన అమర్నాథ్ రెడ్డితో ఏడవ వివాహం చేసుకొని అతని సహాయంతో తనను చంపాలని ప్రయత్నిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. స్నేహితుల ద్వారా పరిచయమైన ఆ నాగమణి అనే మహిళ తనకు ఎవరూ లేరని నమ్మించి నట్టేట్లో ముంచిందని కన్నీటి పర్యంతమయ్యారు. ఆమె నుంచి తనకు రావాల్సిన డబ్బు, బంగారును ఇప్పించి న్యాయం చేయాలని పోలీసు అధికారులకు విజ్ఞప్తి చేశారు.




## టాయిలెట్ మానిటరింగ్ సర్వేపై సమీక్ష

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పుత్తూరు ప్రజా పరిషత్ కార్యాలయంలో పాఠశాలలలో టాయిలెట్ మానిటరింగ్ సర్వే గురించి పాఠశాలల యాజమాన్య కమిటీ చేర్మన్‌లకు, గ్రామ, వార్డు, సచివాలయ విద్య సహాయకులతో కోఆర్డినేషన్ సమావేశం మండల విద్యాధికారులు తిరుమల రాజు, బాలసుబ్రమణ్యం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాలలలో టాయిలెట్ మానిటరింగ్ సర్వేను గ్రామ, వార్డు సచివాలయ, విద్యా సహాయకులు సోమవారం, గురువారం, పాఠశాలల చైర్మన్లు బుధవారం,శుక్రవారం సర్వే చేయాలన్నారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రతి రోజు మధ్యాహ్నం రెండు గంటలలోగా ఐఎంఎంఎస్ యాప్‌లో ఇన్స్పెక్షన్ ప్రొఫార్మాను సబ్మిట్ చేయాలని తెలిపారు. పాఠశాలలలో మధ్యాహ్న భోజనం పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ, వార్డు ఎడ్యుకేషన్ వెల్ఫేర్‌అసిస్టెంట్లు, స్కూల్‌కమిటీ చైర్మన్‌లు పాల్గొన్నారు.



## ద్రౌపతి సమేత ధర్మరాజులకు పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు, రాహుకాలం పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సోమనాథ్, ప్రధాన కార్యదర్శి హరిబాబు, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## యుపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయాలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ వద్దే వద్దంటూ శ్రీకాళహస్తి నియోజకవర్గం యుటిఎఫ్ నాయకులు శుక్రవారం శ్రీకాళహస్తి తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ యుపిఎస్ వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఒరిగేదేమీ లేదనీ, ఓపీఎస్ అమలయ్యే వరకు యుటిఎఫ్ పోరాటం చేస్తూనే ఉంటుందని ఆ సంఘం జిల్లా సహాయధ్యక్షులు సూర్య ప్రకాష్ స్పష్టం చేశారు. యూపీఎస్ విధానం బాగుందంటూ ప్రభుత్వాలు ఉద్యోగ ఉపాధ్యాయులను మోసం చేస్తూ, ప్రజలకు తప్పుడు సంకేతాలిస్తూ ఊకదంపుడు ప్రచారాలు చేస్తున్నారే తప్ప ఆ విధానంలో పాత పెన్షన్ విధానంలో ఉన్న సౌలభ్యాలు లేవని తేల్చి చెప్పారు. వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యుపిఎస్ విధానంకు స్వస్తి పలకకుంటే తగిన పర్యావసనాలు చవిచూడక తప్పదని హెచ్చరించారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు కే మోహన్ బాబు, ఓ విజయ కుమార్, నాయకులు, వై విజయశ్రీ, జి శ్రీనివాసుల, శివకుమార్, దీపిక, మునెయ్య, హేమాంబరధరరావు, భక్తవత్సలం, ఈశ్వరయ్య, అబ్దుల్ సమాద్, బి రవికుమార్, గుణశేఖర్, పురుషోత్తం, రుక్మాంగద రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# పేదలకు అన్నదానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నందమూరి బాలకృష్ణ సినీ రంగ ప్రవేశం చేసి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద బాలకృష్ణ అభిమాన సంఘం నాయకులు మనోహర్ రెడ్డి అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మబ్బు దేవరాయన్ రెడ్డి, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, క్లస్టర్ ఇంచార్జ్ జేబీ శ్రీనివాస్ పాల్గొని సుమారు 1000 మందికి అన్నదానం చేశారు. వారు మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ తండ్రికి తగ్గ తనయుడిగా ఆయన అడుగుజాడల్లో నడుస్తూ నట జీవితానికి ఉన్ని తెచ్చిన వ్యక్తి అన్నారు. తండ్రి స్థాపించిన తెలుగుదేశం పార్టీలో ప్రజా ప్రతినిధిగా ఎన్నికై ప్రజలకు తన వంతు సేవలను నిరసిస్తూ ప్రజల అభిమానాన్ని చాటుకుంటున్నారు. అలాగే తన తల్లి పేరు మీద బసవ తారకం క్యాన్సర్ హాస్పిటల్ ను నిర్వహిస్తూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు పేదలకు ఉచిత వైద్యాన్ని అందిస్తూ మానవతాన్ని చాటుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర్ కార్యదర్శి నైనర్ మహేష్ యాదవ్, నాయకులు చేజర్ల మనోహరాచారి, అమ్మగుంట యశ్వంత్ రెడ్డి, చింత చెంగయ్య, గిరీష్ కుమార్, బాలయ్య అభిమానులు పాల్గొన్నారు.



## వైభవంగా శుక్రవారం పూజ



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని చవట గుంట శ్రీకృష్ణ ద్రౌపతి ధర్మరాజుల మహాభారతం ఆలయంలో శుక్రవారం పూజను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ద్రౌపది దేవిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. కమ్మ కండ్రిగ గ్రామానికి చెందిన కళావతి, ముని శంకరయ్య దంపతులు ఉభయదారులుగా వ్యవహరించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ధర్మకర్త పేట రాధా కృష్ణారెడ్డి ఏర్పాటులను పర్యవేక్షించారు.